


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 08-11-2019 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 52 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# మదుపరులకు సవర్ణావకాశం

- భారత్‌లో సంపదను సృష్టించండి
- ధర్మశాలలో 'రైజింగ్ హిమాచల్:
- గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్ 2019
- ప్రారంభించిన ప్రధాని మోదీ




ధర్మశాలః ఇన్‌వెస్టర్‌లకు అనుకూలమైనటువంటి స్థితిగతుల ను నెలకొల్పేందుకు భారతదేశం అనేక చర్యల ను తీసుకొంటోందని ఉద్ఘాటన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు హిమాచల్ ముఖ్యమంత్రి ని అభినందించిన ప్రధాన మంత్రి కార్యక్రమాని కి విచ్చేసిన జన సమూహాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, సంపద ను స ృష్టిస్తున్న వారందరినీ ఈ సదస్సు కు ఆహ్వానిస్తున్నందుకు తాను సంతోషిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో పర్యటిస్తున్నారు. ధర్మశాలలో జరుగుతున్న రైజింగ్ హిమాచల్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ భేటీని ప్రధాని మోదీ ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా హిమాచల్ ప్రభుత్వానికి, ఆ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని గడిచిన రెండేళ్లలో హిమాచల్ ప్రదేశ్ గణనీయ అభివృద్ధిని సాధించిందన్నారు. ఇది వరలో రాష్ట్రాలు పెట్టుబడుల ను ఆకర్షించడం కోసం వివిధ డిస్కౌంట్ లను ఇవ్వజూపుతూ వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇన్‌వెస్టర్ లు ఏ రాష్ట్రం ఎక్కువ రాయితీల ను లేదా డిస్కౌంట్ లను ఇస్తుందా, అని ఎదురు చూసేవారని కూడా ఆయన అన్నారు. గత కొన్ని సంవత్సరాల లో డిస్కౌంటు లను ఇవ్వజూపడం లేదా పారిశ్రామికవేత్తల కు తగ్గింపుల ను ఇవ్వజూపడం లో నెలకొన్న ఈ పోటీ తో పారిశ్రామికవేత్తల కు గానీ లేదా రాష్ట్రాల కు గానీ - ఎవ్వరికీ ఎటువంటి లాభం లేదని అర్థం చేసుకొన్నాయని ప్రధాన మంత్రి అన్నారు.

రాష్ట్రాల లో పెట్టుబడి పెట్టడానికి ఇన్‌వెస్టర్ లకు ఒక అనుకూల వాతావరణం ఏర్పడటం అనేది అత్యవసరం. ఎక్కడయితే ఇన్‌స్పెక్టర్ రాజ్ కు తావు ఉండదో, అదే మాదిరిగా ప్రతి దశ లోను అనుమతుల ను పొందవలసిన అవసరం ఉండదో అటువంటి పరిస్థితులు ఉండాలని ఆయన అన్నారు. ప్రస్తుత కాలం లో రాష్ట్రాలు ఆ కోవ కు చెందిన ఇకో సిస్టమ్ ను ఇన్‌వెస్టర్ లకు కల్పించాలని పోటీ పడుతున్నాయని ఆయన అన్నారు. గత కొన్ని సంవత్సరాలు గా వ్యాపార నిర్వహణ లో సౌలభ్యం, పాతబడిపోయిన చట్టాల ను రద్దు చేయడం వంటి అనేక సంస్కరణల ను ఈ దిశ గా చేపట్టడం జరిగిందని ఆయన వివరించారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఏర్పడితే, అది ప్రపంచ వేదిక మీద మన పరిశ్రమల పోటీతత్వాన్ని పెంపొందింప చేస్తుందని ఆయన అన్నారు. ఇది రాష్ట్రాల కు, స్థానిక జనాభా కు మరియు యావత్తు దేశాని కి ప్రయోజనాన్ని అందిస్తుందని, ఇది జరిగిన నాడు భారతదేశం శర వేగం గా పురోగమిస్తుందని ప్రధాన మంత్రి తెలిపారు.

పరిశ్రమ కూడా ఒక స్వచ్ఛమైనటువంటి మరియు పారదర్శకమైనటువంటి వ్యవస్థ ను, ప్రభుత్వాల ను వాంఛిస్తుందని ఆయన చెప్పారు. అవాంచిత చట్టాలు మరియు ప్రభుత్వ జోక్యాలు పరిశ్రమ యొక్క పురోగతి ని అడ్డగించడం లో పాత్ర ను పోషిస్తాయని ఆయన అన్నారు. ఇటువంటి మార్పుల కారణం గా భారతదేశం ప్రస్తుతం వ్యాపార స్నేహశీల గమ్యస్థానం గా నిలబడిందని ఆయన చెప్పారు. ప్రస్తుతం భారతదేశంలో తరువాయి 2లో..

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాడా .. అధికారంలోకొచ్చాక

# అండగా నిలబడ్డా

- అగ్రిగోల్డ్ బాధితులకు చెక్కుల పంపిణీ
- మోసపూరిత మాటలు నమ్మరాదు
- ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి



గుంటూరు : అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తున్నందకు ఆనందంగా ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు హయాంలో అగ్రిగోల్డ్ స్కామ్ జరిగిన బాధితులకు న్యాయం జరగలేదని గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అగ్రిగోల్డ్ బాధితుల తరఫున పోరాటం చేశామని.. అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి అండగా నిలబడుతున్నామని తెలిపారు. గురువారం గుంటూరులోని పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బుల పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. మీ సోదరుడు అధికారంలోకి వస్తే న్యాయం చేస్తాడని భావించిన అక్కా చెల్లమ్మలకు ధన్యవాదములు. అగ్రిగోల్డ్ బాధితులు ఐదేళ్లుగా పడుతున్న బాధలు చూశా.. మీ అందరికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ మీ ముందు నిలబడ్డాను. 3,648 కి.మీ సాగిన నా పాదయాత్రలో ప్రతి గ్రామంలో అగ్రిగోల్డ్ బాధితుల కష్టాలను విన్నాను. నేను ఉన్నానని మాట ఇచ్చాను. మీకు ఇచ్చిన తరువాయి 2లో..

# పెట్టుబడులకు ఏపీ అనుకూలం

## విశాఖలో బిమ్స్‌టెక్ అంతర్జాతీయ సదస్సు



విశాఖ సిటీ: విభజన చట్టంలోని హామీ మేరకు ఏపీలో దుగరాజపట్నం, రామయ్యపట్నంలలో పోర్టుల ఏర్పాటుపై ఏపీ ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయి నివేదిక కోరామని.. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రెండింటిలో ఒక చోట జాతీయ పోర్టు నిర్మాణం చేపడతామని కేంద్ర నౌకాయాన శాఖా మంత్రి మన్సూక్ మాండవియా తెలిపారు. బంగాళాఖాతానికి ఆనుకుని ఉన్న ఏడు దేశాలతో పోర్టుల అభివృద్ధిపై రెండు రోజుల బిమ్స్ టెక్ అంతర్జాతీయ సదస్సు విశాఖ లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి మన్సూక్ మాండవియా మాట్లాడుతూ.. బిమ్స్ టెక్ లో భారతదేశం పాత్ర అత్యంత కీలకమైందని...ఏడు దేశాల మధ్య పోర్టుల అభివృద్ధి, ఎగుమతులలో సహాయ సహకారాలపై చర్చించి పరస్పర అంగీకార నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

బంగ్లాదేశ్-ఇండియా మధ్య పరస్పర ఒప్పందాల కారణంగా నేరుగా ఎగుమతులకి అవకాశం ఏర్పడిందని వివరించారు. క్రూయిజ్ టూరిజం అభివృద్ధికి ఫిబ్రవరిలో అంతర్జాతీయ సదస్సు నిర్వహించబోతున్నామని చెప్పారు. ఐఐటి ఖరగ్పూర్ లో పోర్టుల అభివృద్ధి పై వెయ్యి కోట్లతో అత్యాధునిక తరువాయి 2లో..

## అగ్రిగోల్డ్ బాదితులకు ప్రభుత్వం బడ్జెట్‌లో

# 1150 కోట్లు కేటాయింపు

- తొలిదశలో రూ.10 వేలు లోపు డిపాజిట్ దార్లలకు
- జిల్లాలో రూ.40 కోట్లుతో 52 వేల కుటుంబాలకు లబ్ది
- పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడిన ముఖ్యమంత్రి
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖ సిటీః అగ్రిగోల్డ్ బాదితులను ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. అగ్రిగోల్డ్ బాదితులకు తొలి దశలో 10 వేల రూపాయలు లోపు డిపాజిట్ దారులకు ప్రభుత్వం తరఫున చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని సిరిపురంలోని గురజాడ కళాక్షేత్రంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాదితులకు న్యాయం చేయడానికి, ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా రాష్ట్ర బడ్జెట్ లో ప్రభుత్వం 1150 కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. పాదయాత్రలో ఇచ్చిన తరువాయి 2లో..

## విశిష్ట సేవకులకు వైఎస్సార్ లైఫ్‌టైమ్ అవార్డులు

- రూ.10 లక్షల నగదు సహా
- సీఎం చేతుల మీదుగా సన్మానం
- 2020 సంవత్సరం నుంచి శ్రీకారం
- సీఎందే తుది నిర్ణయం .. ఉత్తర్వులు జారీ

వార్త 6వ పేజీలో




# అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ప్రభుత్వం

## ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం వైఎస్ కుటుంబానికే చెల్లింది .. రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం: అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం అండగా వుందని రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. గురువారం స్థానిక ఆనందమయి కళ్యాణ మండపంలో అగ్రిగోల్డ్ బాధితులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి స్పీకర్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగ్రిగోల్డ్ బాధితులు తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక, కోల్ కత్తా, ఛత్తీస్ ఘడ్ తదితర రాష్టాలలో వున్నారని చెప్పారు. కాని ఏ రాష్ట్రంలోను లేని విధంగా మన రాష్ట్రంలోనే బాధితులను ఆదుకోవడం జరుగుతున్నదని తెలిపారు. బిడ్డల చదువుకోసం, వారి భవిష్యత్తుకోసం పైసా పైసాగా కూడబెట్టిన సొమ్మును అగ్రిగోల్డ్‌లో పెట్టుబడి పెట్టి మోసపోయిన వారిని ముఖ్యమంత్రి ఆదుకోవడం అధ్బుతమైన విషయమని అన్నారు. మొదటి విడతగా, రూ.10 వేల కంటే తక్కువ డిపోజిట్ చేసిన 3,69,655 మంది బాధితులకు రూ.265 కోట్లు విడుదల చేయడం జరుతున్నదన్నారు. జిల్లాలోని 45 వేల 834 మంది అగ్రిగోల్డ్ బాధితులకు రూ.31.41 కోట్లు నేరుగా వారి వ్యక్తిగత ఖాతాలకు ఆన్ లైన్లో జమ చేయడం జరుగుతుందని చెప్పారు. వారి వ్యక్తిగత ఖాతాలకు రూ.10 వేలు జమ కాబడుతుందన్నారు. ఇంకా మిగిలిన వారికి రెండన విడతలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సచివాలయాల ఏర్పాటు ద్వారా గ్రామాలు బలోపేతం అవుతాయన్నారు. రహదారులు, భవనాల శాఖామాత్యులు ధర్మాన క ృష్ణదాస్ మాట్లాడుతూ, తరువాయి 2లో..

## మరిడిమాంబ గుడికి
# దాత రూ.2లక్షల విరాళం



దేవరాపల్లి : దేవరాపల్లిలో నిర్మిస్తున్న మరిడి మాంబ దేవా లయానికి స్టీల్ గేట్లు నిమిత్తం కొల్లి సత్యం, వరలక్ష్మి దంపతులు కొల్లి దేముడు, ఎర్రయ్యమ్మ దంపతుల జ్ఞాపకార్థం మరిడి మాంబ ఆల యానికి స్టీల్ గేట్లు నిర్మించేందుకు రూ.2 లక్షల రూపాయలు విరా ళంగా గురువారం అందజేశారు.

ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, వరదపురెడ్డి లలితనాయుడు, వాలెటి నాగరాజు, వెత్సా రమేష్, రాజేష్, జాగరపు అబద్ధం, పరవాడ రవి, సన్ని బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హిందీపరీక్షలో లక్కవరం విద్యార్థుల ప్రతిభ



హిందీ పరీక్షలో ప్రతిభకనబరచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

చోడవరం : ఈ ఏడాది సెప్టెంబరు నెలలో దక్షిణ భారత హిందీ ప్రచార సభ మద్రాసు వారు నిర్వహించిన పరిచయ్, ప్రాథమిక, మాధ్య మిక, రాష్ట్రీయ, ప్రవేశిక పరీక్షలో మండలం లోని లక్కవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.జె.సుందర్ సింగ్ తెలిపారు. మొత్తం 107 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా శతశాతం ఉత్తీర్ణత సాధించి నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హిందీ ప్రచారక్ వి.నాగమణి, హిందీ ఉపాధ్యాయు రాలు పి.విజయలక్ష్మిని, విద్యార్థులను ప్రధానో పాధ్యాయులు, స్కూల్ కమిటీ ఛైర్మన్ కర్రి సంహాచలం నాయుడు అభినందించారు.

# సమత ఆధ్వర్యంలో క్యాన్సర్ అవరెనస్ డే




విశాఖపట్నం : స్థానిక సమత కళాశాలలో క్యాన్సర్ గురించి అవగాహన సదస్సు నిర్వహిం చడం జరిగింది. ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎస్.విజయ రవీంద్ర గారు మాట్లాడుతూ క్యాన్సర్ తో బాధపడే ప్రతి ఒక్కరికి ఎన్.ఎస్.ఎస్‌యూనిట్ తరపున క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తూ, వారి యొక్క జీవితాన్ని ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అన్ని విధాలుగా సహాయపడాలని కోరడం జరిగింది.

కళాశాల డైరెక్టర్ డాక్టర్. జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సమాజముపై బాధ్యత కలిగి ఉండాలని మనమందరం ఈ క్యాన్సర్ వ్యాధి యొక్క లక్షణాలను కనిపెట్టి దగ్గరలో ఉన్న వైద్యులచే సరైన వైద్యం అందించాలని దానికి ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో...

కళాశాల ఎన్.ఎస్.ఎస్. పిఓఎస్ జి. వెంకటేశ్వరరావు, డాక్టర్ బి రాజేష్ కుమార్ టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మాతృభాషలోనే విద్యాబోధన చేయాలి



దేవరాపల్లి : ప్రాథమిక పాఠశాలలో మాత ృభాషలోనే విద్యా బోధన జరగాలని ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. 1నుంచి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ బోధన చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి ఓ కు నిరసనగా దేవరాపల్లిలో ఎం ఆర్ ఆర్ కేంద్రం వద్ద గురువారం నల్లబ్యాజిలు ధరించి ఫ్యాప్టో నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనిసెఫ్, నూతన జాతీయ విద్యా విధానం - 2019 ప్రకారం 1 నుంచి 8 వ తరగతి వరకు మాత ృభాషలో బోధన కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం సిపార్సు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం బేఖాతర్ చేసి ఏకపక్షంగా ఆ తరగతి విద్యార్థు లకు 2020-21 విద్యా సంవత్సరం నుంచి పూర్తి స్థాయిలో ఆంగ్లమాధ్యమంలోనే బోధన చేయా లంటూ జీఓ ను విడుదల చేయడం సరి కాదన్నారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో ఛైర్మన్ బి. శ్రీనివాస రావు, కె.రాంబాబు, ఎర్రయ్య దొర, ప్రకాష్ బాబు, మూర్తి, హరినారాయణ తది తరులు పాల్గొన్నారు.

## ఎన్నికల పరిశీలకులుగా
# మళ్ల సురేంద్ర



అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ చోడవరం నియోజవర్గ సంస్థాగత ఎన్నికల పరిశీలకునిగా అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు మళ్ళ సురేంద్ర నియమితులయ్యారు. విజయవాడలో జరిగిన తెలుగు దేశంపార్టీ ఎన్నికల వర్క్‌షాపులో పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈయనను నియ మించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో 26 సంవ త్సరాలుగా పార్టీ బలో పేతానికి కృషి చేసినందుకు ఈ పదవి దక్కిందని అన్నారు. పార్టీ అధికారం లోకి రావడం కోసం సాయి శక్తిల కృషి చేస్తానని తెలిపారు.

# కామ్రేడ్ రమేష్ ద్వితీయ వర్ధంతి



రమేష్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

నాతవరం : గురువారం సిఐటియు మండల కమీటి అద్వర్యంలో కామ్రేడ్ ఎస్.రమేష్ ద్వితీయ వర్ధంతిని నిర్వహిం చారు. రమేష్ గారి చిత్రపటానికి పూల మూల వేసి నివాల్లు అర్పిం చారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ ప్రధాన కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ రమేష్ చిన్న నాటి నుండి కళా కారుడుగా, విద్యార్థి నాయకుడిగా ఎదిగి కార్మిక ఉద్యమ నాయ కుడుగా ఎన్నో పోరాటాలు చేశారన్నారు. అంగన్వాడీ, ఆశ, మిడ్డేమిల్, ముఠా తదితర సంఘటిత, అసంఘటిత కార్మికుల కోసం పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు గజలక్ష్మి, మిడ్డేమిల్ నాయకులు సత్యకళ, చినతల్లి, ఆశ నాయకులు అమ్మాజి, రాజు, ముఠా నాయకులు ఎస్.తాతారావు పాల్గొన్నారు.

## ఘనంగా మరిడిమాంబ
# అమ్మవారి పండుగ



నాతవరం : మండలంలోని జిల్లేడిపూడి గ్రామ దేవత కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీశ్రీశ్రీ మరిడిమంబ అమ్మవారి పండుగ మహోత్స వాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మ వారిని దర్శించుకోవడం కోసం చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చి అమ్మవారి దర్శించుకున్నారు. ఆలయం వద్ద జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు మజ్జిక పంపిణి కార్యక్రమం, మధ్యాహ్నా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## ఈనెల 9న రైతు భరోసా పై ప్రత్యేక స్పందన
### నర్సీపట్నం ఆర్డీవో గోవిందరావు

నర్సీపట్నం : ఈ నెల 9వ తేదీ రెండవ శనివారం రైతు భరోసా పై ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావు తెలిపారు. గురువారం రైతు భరోసా, గృహ నిర్మాణ శాఖ పై నర్సీపట్నం డివిజన్ పరిధిలో గల తహ శీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నవరత్నా లలో భాగంగా వైయస్ఆర్ రైతు భరోసా పథకానికి సంబంధించి అర్హులైన రైతులందరికీ పథకాన్ని అందించే విధంగా చర్యలు తీసుకునేందుకు వీలుగా నవంబర్ 9వ తేదీ రెండవ శనివారం అన్ని మండల తహశీల్దార్ కార్యాలయాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రైతులు, కౌలు రైతుల సమస్యలను, సందేహాలను తీర్చేందుకు ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజాసాధికార సర్వేలో పేరు లేకపోయినా, వెబ్‌లాండ్‌లో నంబర్లు సరిగా లేకపోవడం, పట్టాదార్ పాస్ పుస్తకంలో ఉన్న బ్యాంకు ఖాతాలు ఆధార్ సీడింగ్ కాక పోవడం,అంతేకాక పట్టాదారు పాసు పుస్తకాల్లో మర ణించిన వారి పేర్లు తొలగింప పడకుండా ఉండి, వారికి సంబంధించిన వార సులు తమ పేర్లను నమోదు చేసుకోవడానికి వీలుగా దరఖాస్తు లను అందజేయవచ్చునన్నారు.

# 300 లీటర్ల పులిసిన బెల్లం ఊట ధ్వంసం

నర్సీపట్నం : నర్సీపట్నం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది, విశాఖపట్నం ఎన్‌ఫోర్సుమెంట్ సిబ్బందితో కలిసి నర్సీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నర్సీపట్నం మండలం పెదబడ్డేపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించి నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 300 లీటర్ల పులిసిన బెల్లం ఊటలను ధ్వంసం చేయడం జరిగిందని నర్సీపట్నం ఎక్సైజ్ సిఐ ఎ.సంతోష్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రోలుగుంట మండలం ఎంకె.పట్నంలో దాడులు నిర్వహించి రాజుబాబు అనే వ్యక్తిని ఐదు లీటర్ల నాటు సారాతో పట్టుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేశామన్నారు. రోలుగుంట గామాల్లో నాటుసారా తయారీదారులు, అనుమానం ఉన్న వ్యక్తులను 23 మందిని రోలు గుంట మండల తహశీల్దార్ ముందు బైండోవర్ చేస్తామని సిఐ తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ప్రభుత్వం

ఎన్నో ఇబ్బందులు పడి దాచుకున్న సొమ్మును అగ్రిగోల్డ్‌లో డిపోజిట్ చేసి మోసపోయిన ప్రజలకు సి.ఎం. సాయం అందిస్తున్నారని అన్నారు. బ్యాంకులలోను, చట్టబద్ధత గల సంస్థలలో మాత్రమే సేవింగ్స్ చేసుకోవాలన్నారు. ప్రజలకు విద్య, వైద్యం, వంటి సంక్షేమ పథకాలను అందిస్తున్నదన్నారు. సి.ఎం. యువతకు ఉద్యోగాల కల్పన, రైతులకు భరోసా, మహిళా రిజర్వేషన్, 75 శాతం స్థానికులకు పరిశ్రమలలో ఉద్యోగాలు వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ, ప్రజలు మోసపూరిత మాటలను నమ్మరాదని అన్నారు. మోసపోయిన బాధితులకు ప్రభుత్వం డబ్బులు చెల్లించే ప్రక్రియ ఇదే ప్రథమమని అన్నారు.

కార్యక్రమంలో బాధితులు మాట్లాడారు. ముఖ్యమంత్రికి తమను ఆదుకున్నందుకు క ృతజ్ఞతలు తెలిపారు. రూ.31 కోటి 41 లక్షల 59 వేల 741 రూపాయల చెక్కును అందచేసారు.

ఈ కార్యక్రమానికి ఎచ్చెర్ల శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్, పలాస శాసన సభ్యులు సీదిరి అప్పలరాజు, దువ్వాడ శ్రీకాంత్, జిల్లా గ్రామీణ అభివ ృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎ.కళ్యాణ చక్రవర్తి, సురంగి మోహనరావు, హనుమంతు కిరణ్ కుమార్, టి.కామేశ్వరి, వివిఎస్.ప్రకాష్, నలుమూలల నుండి విచ్చేసిన జిల్లాలోని అగ్రిగోల్డ్ బాధితులు, తదితరులు హాజరైనారు.

## మదుపరులకు సువర్ణావకాశం

అభివ ృద్ధి వాహనం ఒక నూతన వైఖరి తోను, ఆలోచన సరళి తోను ముందుకు కదులుతోందని దీనికి సమాజం, 'న్యూ ఇండియా' ను ప్రోత్సహిస్తున్నటువంటి ప్రభుత్వం, ధైర్యం చేస్తున్నటువంటి ఒక పరిశ్రమ తో పాటు, పంచుకొనే ఉద్దేశ్యం కలిగిన జ్ఞానం.. ఈ నాలుగు చక్రాలు ఈ వాహనాని కి అమరాయని ఆయన అన్నారు. భారతదేశం 2014వ సంవత్సరం నుండి 2019వ సంవత్సరం మధ్య కాలం లో సులభతర వ్యాపార నిర్వహణ స్థానాల లో 79 అంచెలు ఎగబాకిందని ప్రధాన మంత్రి అన్నారు. "ప్రతి ఏటా మేము ప్రతి ఒక్క పరామితి లోను మెరుగుదల ను సాధిస్తున్నాము. ఈ ర్యాంకింగ్ లలో మెరుగుదల కు అర్థం మా ప్రభుత్వం పరిశ్రమ కోసం అట్టడుగు స్థాయి లో అవసరాల ను క్షుణ్ణం గా అవగాహన చేసుకొని, నిర్ణయాలు తీసుకొంటోందని బోధ పడుతోంది" అని ఆయన అన్నారు. "ఇది కేవలం ర్యాంకింగ్ లలో నమోదైన మెరుగుదల మాత్రమే కాదు. భారతదేశం లో వ్యాపారం నిర్వహించే తీరు లో ఒక ప్రధానమైనటువంటి క్రాంతి కూడా. నేటి ప్రపంచ ముఖచిత్రం లో భారతదేశం బలం గా నిలబడింది. మేము మా ఆర్థిక పునాదుల ను బలహీన పడటానికి అనుమతించక పోవడం దీనికి కారణం" అని ఆయన అన్నారు. పరిశ్రమ కు ప్రస్తుతం పటిష్టమైనటువంటి ఇన్‌సాల్వెన్సీ ఎండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్ ద్వారా ఒక సరి అయిన నిష్క్రమణ మార్గాన్ని తెరవడం జరిగిందని ఆయన అన్నారు. మధ్య తరగతి ప్రజల ప్రయోజనం కోసం కేంద్ర ప్రభుత్వం ఒక ప్రధాన నిర్ణయాన్ని తీసుకొంది. అది ఏమిటేంటే, ప్రభుత్వం దేశవ్యాప్తం గా ఆగిపోయిన గ ృహ నిర్మాణ పథకాలను పునః ప్రారంభించాలని నిర్ణయించింది. తద్వారా 4.58 లక్షల కుటుంబాలు పెట్టుబడి పెట్టినవారి ఇళ్ళ ను ప్రస్తుతం దక్కించుకోగలుగుతాయి అని ఆయన అన్నారు.

ప్రభుత్వం కార్పొరేట్ ట్యాక్స్ ను నూతన దేశీయ కంపెనీల కోసం 15 శాతాని కి తగ్గించినట్లు కూడా ఆయన వివరించారు. భారతదేశాన్ని పెట్టుబడి పెట్టడం కోసం అత్యంత అనుకూలమైనటువంటి గమ్యస్థానాల లో ఒకటి గా పరిగణించవలసిందంటూ పరిశ్రమ రంగాని కి మరియు ప్రపంచ ప్రతినిధుల కు ఆయన మనవి చేశారు. మౌలిక సదుపాయాల అభివ ృద్ధి కి 100 లక్షల కోట్ల రూపాయల కు పైగా పెట్టుబడి పెట్టాలన్న నిర్ణయం హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాని కి కూడా లాభదాయకం అవుతుందని ప్రధాన మంత్రి అన్నారు. ఇన్‌వెస్టర్ ఫ్రెండ్లీ ఎన్‌వైరన్‌మెంట్ ను ఏర్పాటు చేయడం కోసం అనేక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాల ను చేపడుతున్నందుకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భం లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యల ను ఆయన ప్రస్తావించారు. వాటిలో సింగిల్ విండో క్లియరన్స్ సిస్టమ్ రంగాల వారీ ప్రత్యేక విధానాలు, భూమి కేటాయింపున కు పారదర్శక వ్యవస్థ ల వంటి చర్యలు ఈ రాష్ట్రాన్ని పెట్టుబడి కి ఒక ఆకర్షణీయమైన గమ్యస్థానం గా రూపొందించాయని చెప్పారు. కాన్ఫెరెన్స్ టూరిజమ్ పరం గా హిమాచల్ లో అపారమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాన మంత్రి అభివర్ణించారు. హిమాచల్ ప్రదేశ్ యొక్క పెట్టుబడి సామర్థ్యాన్ని మరియు అవకాశాల ను కళ్ళ కు కట్టిన ఒక ప్రదర్శన ను కూడా ప్రధాన మంత్రి వీక్షించారు. ఇదే సందర్భం లో ప్రధాన మంత్రి ఒక కాఫీ టేబల్ బుక్ ను కూడా ఆవిష్కరించారు.

## అండగా నిలబడ్డా

మాట నిలబెట్టుకునేందుకు తొలి అడుగు వేశాను. కోర్టు పరిధిలో ఉన్నా.. తొలి విడతలో భాగంగ దాదాపుగా 3.70లక్షల మంది బాధితులకు న్యాయం చేస్తున్నాం. రూ. 10వేలలోపు డిపాజిట్లు ఉన్న బాధితులను ఆదుకునేందుకు రూ. 264 కోట్లు విడుదల చేశాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి బడ్జెట్‌లోనే అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునేందుకు కేటాయింపులు చేశాం. ఐదు నెలల్లోపే బాధితులకు న్యాయం చేయగలుగుతున్నందుకు ఆనందంగా ఉంది. భవిష్యత్తులో మరింత మందికి న్యాయం చేస్తాం. త్వరలోనే రూ. 20వేలలోపు డిపాజిట్ చేసినవారికి డబ్బులు అందజేస్తాం.

ఈ ఐదు నెలల్లోనే నాలుగు లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించాం. గ్రామా సచివాలయాల ద్వారా లక్ష 30వేల శాశ్వత ఉద్యోగాలు ఇచ్చాం. 2.25 లక్షల మంది ఆటో కార్మికులకు.. వైఎస్సార్ వాహన మిత్ర అందించాం. పాదయాత్రలో చెప్పిన విధంగా ప్రతి రైతన్నకు రైతు భరోసా అందించాం. అప్పుడు రూ. 12,500 రైతులకు ఇస్తామని చెప్పిన.. దానిని రూ. 13,500కు పెంచాం. అవ్వాతాతల పెన్షన్ కోసం రూ. 1350 కోట్లు మంజూరు చేశాం. గత ప్రభుత్వం కంటే మూడు రెట్లు అధికంగా పించన్ ఇస్తున్నాం. 65 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా కంటి వెలుగు అందిస్తున్నాం. 4.5 లక్షల మంది విద్యార్థులక శస్త్ర చికిత్సల చేయించడం, కంటి అద్దాలు అందజేయడం చేశాం.

ప్రైవేటు రంగంలో నిరుద్యోగ యువతకు మేలు జరగాలని.. పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం తీసుకోచ్చాం. ఏడాదికి రూ. 10 వేలు ఇస్తూ ఆటో కార్మికులను ఆదుకుంటున్నాం. మొట్టమొదటిసారిగా జూడిషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేశాం. దేశంలో ఎవరు చేయని విధంగా రివర్స్ టెండరింగ్ తీసుకొచ్చాం. పోలవరంలో రివర్స్ టెండరింగ్ ద్వారా రూ. 800 కోట్లు ఆదా చేశాం. అవినీత రహితంగా, పారదర్శకంగ పాలన కొసాగిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు నామినేటేడ్ పదవుల్లో, పనుల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాం అని తెలిపారు. ఇంకా గొప్పగా.. మీ మనస్సులో నిలబడే విధంగా పాలన కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.

అర్హులకు మరో అవకాశం..

ఇప్పటివరకు తమ పేరు నమోదు చేసుకోని అర్హులైన అగ్రిగోల్డ్ డిపాజిటర్లకు సీఎం వైఎస్ జగన్ మరో అవకాశం కల్పించారు. అలాంటి వారు.. నెల రోజుల్లోగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. కలెక్టరేట్, ఎమ్మార్వో, గ్రామ సచివాలయాల్లో కూడా నమోదు చేసుకోవచ్చని అన్నారు.

## పెట్టుబడులకు ఏపీ అనుకూలం

పరీక్షల సాంకేతిక ల్యాబరేటరీ ఏర్పాటు చేశామన్నారు. సాగర్మాల యోజన లో రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 73 ప్రాజెక్ట్ ల అభివృద్ధి చేపడుతున్నామన్నారు.

**పెట్టుబడులకు ఏపీ అనువైన రాష్ట్రం..**

పెట్టుబడులకి ఆంధ్రప్రదేశ్ అనువైన రాష్ట్రమని...తమ ప్రభుత్వం పెట్టుబడుదారులకి సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు మంజూరు చేస్తామని ఏపీ మంత్రులు గౌతమ్ రెడ్డి, అవంతి శ్రీనివాస్‌లు తెలిపారు. విశాఖ నగరం పర్యాటకంగా... ఆర్థికంగా పెట్టుబడులకి అవకాశమన్నారు. ఈ సదస్సులో భాగంగా పోర్టుల అభివృద్ధి, ఉత్పత్తి పెంపు, పెట్టుబడి అవకాశాలు, స్వేచ్ఛా వాణిజ్య అభివృద్ధి, టూరిజం అభివృద్ధి, సెక్యూరిటీ,సేఫ్టీ కి సంబంధించిన అంశాలపై ఏడు దేశాల ప్రతినిధులు చర్చించారు.

బంగాళాఖాతం అనుకుని ఉన్న దేశాల మధ్య బహుళ రంగాలు, సాంకేతిక, ఆర్థిక క రంగాల సమన్వయంపై ఈ సదస్సు చర్చకు వేదికగా మారింది. 1997 లో బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, శ్రీలంక, థాయిలాండ్, నేపాల్, భూటాన్ లు సభ్య దేశాలుగా బిమ్స్ టెక్ ప్రారంభమైంది. బిమ్స్ టెక్ ప్రారంభమైన 32 సంవత్సరాల తర్వాత తొలిసారి విశాఖ పోర్టు ఇందుకు ఆతిథ్య మిస్తోంది. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, విశాఖ పోర్టు ట్రస్ట్ ఛైర్మన్ రామ్మోహనరావు, ఏడు దేశాల ప్రతినిధులు, ప్రైవేట్ పోర్టుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన రైతుకు
# రైతు భరోసా అందించడమే ప్రభుత్వ ధ్యేయం

గొలుగొండ : అర్హత కలిగిన రైతుకు రైతు భరోసా అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తహశీల్దార్ వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం సాయంత్రం తహశీల్దార్ కార్యాలయంలో వ్యవ సాయశాఖ, రెవెన్యూశాఖలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా పథకంపై అర్హత ఉన్న రైతులకు న్యాయం జరగాలన్నారు. దీనిపై నవంబరు 9న రెండవ శనివారం ఉదయం 10నుండి సాయంత్రం 5వరకు ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించి మిగి లిన రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి వారికి రైతు భరోసా అందించాలని కోరారు.

# 9న రమణీయ సరాగాలు

### పోస్టర్ ఆవిష్కరించిన వీఎంఆర్‌డిఏ చైర్మన్ ద్రోణంరాజు



విశాఖ సిటీః ఈ నెల 9న ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్, ఎస్పీ బాలు సంగీత సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 'రమణీయ సరాగాలు' శీర్షికన సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థల ప్రతినిధులు చెన్నా తిరుమలరావు, ఎం.రమణి తెలిపారు. గురువారం ఉదయం విఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు డాక్టర్స్ కాలనీలో గల తన నివాసంలో కార్యక్రమ వివరాలతో రూపొందించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా చెన్నా, రమణి మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన సాయంత్రం 6 గంటలకు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రమణీయ సరాగాల కార్యక్రమంలో వివిధ టివి ఛానల్స్‌లో పాల్గొన్న గాయనీ గాయకులు పలు చిత్రగీతాలను ఆలపిస్తారన్నారు.

సంగీత ప్రియులంతా హాజరు కావాలని కోరారు. ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ చిత్రసీమలో ఘంటసాల, ఎస్పీ బాలు వంటి మహనీయుల పేరిట సంస్థలు స్థాపించి స్థానిక కళాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి



పర్యావరణాన్ని కాపాడాలని అవగాహన ర్యాలీని నిర్వహించనున్నట్లు మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ - అసోషియేషన్ కార్యదర్శి సనపల శ్రీకాంత్, మురళీనగర్ రెసిడెన్షియల్ అసోషియేసన్ ఉపాధ్యాక్షుడు సనపల వర్రపసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 9వ తేదిన మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోషియేసన్ అద్వర్యంలో పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు గుడ్డ సంచులనే వాడాలని అవగాహన ర్యాలీని నిర్వహించనున్నట్లు జోన్-4 జోనల్ కమీషనర్ పాండురూ సింహచలం హజరు కావాలని అహ్వాన పత్రికను గురువారం అందజేశారు. మురళీనగర్, మాధవధార, తెన్నేటినగర్, తదితర ప్రాంతాలలో ర్యాలీ ఉంటుందని అన్నారు. కీర్తిశేషులు సనపల సూర్యనారాయణ దివ్య ఆశీస్సులతో వారి కుమారుడు సనపల శ్రీకాంత్ తమ అర్థిక సహాయంతో గుడ్డ సంచులను ఉచితంగా పంపిణీ చేయ్యనున్నటు తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 9వ తేదిన శనివారం ఉదయం 9 గంటలకు మాధవధారలో గల శ్రీ మాధవ యువజన సమాజం అవరణలో పర్యావరణంపై అవగాహన ర్యాలీని నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జోన్-4 జోనల్ కమీషనర్ పాండురూ సింహచలం, మురళీనగర్ - రాసిడెన్టియల్ అసోషియేషన్ ఉపాధ్యాక్షులు హెల్త్ ఆఫీసర్ రాజేష్, సనపల వర ప్రసాద్, మాధవధార పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఛైర్మన్ సనపల బంగారురాజు హజరుకానున్నట్లు తెలిపారు.

ఈ ర్యాలీ లో స్కూల్ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ కార్యదర్శి సనపల శ్రీకా రాత్, ఉపాధ్యాక్షులు సనపల భానుశ్, సనపల వర్రపసాద్, సనపల వెంకటరావు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.రమేష్ ద్వితీయ వర్ధంతి సభ



విశాఖ సిటీః జిల్లా కార్మికోద్యమనేత, సిఐటియు జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి కా॥ ఎస్.రమేష్ ద్వితీయవర్ధంతి సభ ఈ రోజు జగదాంబ సిఐటియు ఆఫీస్‌లో జరిగింది. సభ ప్రారంభానికి ముందు కా॥ ఎస్.రమేష్ చిత్రపటానికి సిఐటియు నగర ప్రధానకార్యదర్శి ఎం.జగ్గునాయుడు పూలమాలవేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రమేష్ కింది స్థాయి నుండి పై స్థాయి వరకు కార్మికులను కదిలించారని, అందుకే ఆయన అందరి హృదయాల్లో చిరస్థాయిలో నిలచిపోయారని తెలిపారు. చిన్నపటి నుండి కళాకారునిగా రమేష్ అనేక ప్రజాకళలను ప్రదర్శించారని తెలిపారు. విద్యార్థి దశలోనే స్వామ్యవాద భావాలను ఆకర్షితులై పక్కవాడికి తోడ్పడటం మాటలలో కాక చేతల్లో చూపించారని చెప్పారు. జ్యూట్‌మిల్ ఎన్నికల్లో సిఐటియు జెండా ఎగరవేసి గెలుపుకు ముఖ్యభూమిక వహించారన్నారు. చిట్టివలస జ్యూట్‌మిల్ కార్మికులు, గిరిజన ప్రాంతంలో కాఫీ కార్మికుల సమస్యలపై నికరంగా పోరాడి అనేక సార్లు జైలుకు వెళ్ళారు. విద్యార్థిదశ నుండే సిఐటియు పట్ల ఆకర్షితులై సిఐటియులో పూర్తికాలం కార్యకర్తగా, నిస్వార్థంగా పనిచేసారన్నారు.

ఈ కార్యక్రమానికి సిఐటియు నగర ఉపాధ్యక్షులు వై.రాజు, కార్యదర్శులు ఎం.సుబ్బారావు, డి.అప్పలరాజు, సిఐటియు నాయకులు జి.పోలేశ్వరరావు, ఎం.సూరీడు, కె.నర్సింగరావు, రాజు, దాసు తదితరులు పాల్గొన్నారు.

# పోర్టు కాజువల్ కార్మికులకు న్యాయం చేయండి

- వందలాది కుటుంబాలను ఆదుకోండి
- కేంద్ర షిప్పింగ్ మంత్రికి కార్మికుల వినతి



విశాఖపట్నం : విశాఖ పోర్టు ట్రస్ట్‌లో ఏళ్ళతరబడి క్యాజువల్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న తమను తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని వందలాది మంది కార్మికులు కోరారు. తమ కుటుంబాలకు న్యాయం చేయాలని వీరు చాలా కాలం నుంచి పోరాటం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బిమ్స్ సదస్సులో పాల్గొనడానికి నగరానికి విచ్చేసిన కేంద్ర షిప్పింగ్ మంత్రి మాండవీయను విమానాశ్రయములో విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి విశాఖ పోర్ట్ ట్రస్ట్ మాజీ సలహాదారు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో వందలాది మంది కార్మికులు కేంద్రమంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకుని తమ సమస్యలు తెలియజేశారు.

డాక్ లేబర్ బోర్డు నుంచి 347 మందిని 2009 నాటికి విశాఖ ఫోర్టు ట్రస్ట్ లో విలీనం చేయడం జరిగిందని మంత్రికి వీరు తెలియజేశారు.

కారుణ్య నియామకాలు కింద విధుల్లో తాము చేరామని ఇప్పటి వరకు 27 మందిని పర్మినెంట్ చేసారని. ఇంకి 270 మందిని ఏళ్ళతరబడి నేటి వరకు పర్మినెంట& చేయకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రికి వివరించారు.

గుజరాత్‌లోని కాండ్ల పోర్ట్‌ట్రస్ట్‌లో ఏ విధంగా అక్కడ కార్మికులకు న్యాయం చేశారో అదే రీతిన ఇక్కడ పోర్టులోకూడా తమకు న్యాయం చేయాలని వీరంతా కోరారు. కార్మికులందరికీ అభివాదం చేస్తూ తప్పకుండా న్యాయం చేస్తానని కేంద్రమంత్రి హామి ఇచ్చారు.

ఈ సందర్భంగా కార్మికులు మంత్రికి వినతిపత్రం అందజేశారు. పోర్ట్‌ట్రస్ట్ మాజీ సలహాదారు గంట్ల శ్రీనుబాబు కేంద్రమంత్రిని ఘనంగా సత్కరించి, సింహాద్రి నాధుని చిత్రపటాన్ని బహూకరించారు. కేంద్రమంత్రిని కలుసుకున్న వారిలో కార్మికుల ప్రతినిధులు వర్మ, గోపి, కృష్ణ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. వందలాది మంది కార్మికులు మంత్రికి ప్లెకార్డ్స్‌తో సాదర స్వాగతం పలికారు.

# కంప్యూటర్ సెంటర్ సంచాలకురాలిగా రమాసుధ

### ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్ర విశ్వవిద్యాలయం కంప్యూటర్ సంచాలకురాలిగా ఆచార్య కె. రమాసుధ నియమితులయ్యారు. గురువారం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి ఉత్తర్వులను స్వీకరించారు. ఆచార్య కె.రమాసుధను వర్సిటీ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి అభినందించారు.

***బిఓఎస్ ఛైర్మన్‌గా ఆచార్య జాలాది రవి***

ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలల్లో నిర్వహిస్తున్న హొటల్ మేనేజ్‌మెంట్-కేటరింగ్ టెక్నాలజీ కోర్సులకు బోర్డ్ అఫ్ స్టడీస్ ఛైర్మన్ కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం ఆచార్యులు జాలాది రవి నియమితులయ్యారు. గురువారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి ఉత్తర్వులను స్వీకరించారు.ఆచార్య జాలాది రవిని వర్సిటీ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి అభినందించారు.



*గోపాలపట్నం ఆదిత్య డిగ్రీ కాలేజీలో ఘనంగా సి.వి.రామన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ కె. మురళీ మోహన్ హాజరై సర్ సి వీ రామన్ సేవలను కొనియాడారు.*



జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన సుందరపు విజయకుమార్‌కు గురువారం పూడిమడక జనసేన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేరుగు ప్రవీణ్ కుమార్ పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు

# సత్యదేవుని గిరి ప్రదక్షిణ చూసొద్దాం రా రండి!

**- 12వ తేదీ కార్తీక పౌర్ణమి మంగళవారం సత్యదేవుని గిరిప్రదక్షిణ. - గిరిప్రదక్షిణ కొండదిగువ తొలిపావాంచ వద్ద నుండి ప్రారంభం.**
**- గిరిప్రదక్షిణ ఉదయం 8-00 గంటల నుండి ప్రారంభం**






అన్నవరం...... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి వాసడైన శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి గిరి ప్రదక్షిణ 12వ తేదీ కార్తీక పౌర్ణమి మంగళవారం ఉదయం 7-00 గంటలకు కొండపై నుండి శ్రీ స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను మెట్ల మార్గము ద్వారా పల్లకిపై తీసుకొని వస్తారు. అనంతరం ఉదయం 8-00 గంటలకు తొలిపావాంచ వద్ద ఉత్సవ మూర్తులకు పూజలు చేసిన అనంతరం గిరి ప్రదక్షిణప్రారంభిస్తారు. స్వామి,అమ్మవార్లనుసత్యరధముందు పల్లకిలో తీసుకొని వెళుతుండగా వెనుక సత్యరథంతో భక్త జనం నడుచుకుంటూ వెళ్లతారు.సత్యరథం గ్రామంలోని ప్రధాన రహదారి మీదుగా సుబ్రహ్మణ్య స్వామి ఆలయౌ,టోల్ గేటు,సుబ్బరాయపురం సాక్షి గణపతి ఆలయం మీదుగా జాతీయ రహదారి పైకి వచ్చి అక్కడ నుండి బెండపూడి గ్రామానికి ముందుగా ఉన్న పోలవరం కాలువ గట్టు మీదుగా ప్రారంభమై రత్నగిరి,సత్యగిరిని చుడుతూ పంపా పంపా సరోవరం మీదుగా గిరి ప్రదక్షిణ తొలిపావాంచ వద్ద ముగుస్తుంది.అయితే ఈ గిరి ప్రదక్షిణ సుమారు12 కిలోమీటర్ల దూరం ఉంటుంది.ఈ సత్యగిరి ప్రదక్షిణ ఉదయం 8 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1గంట-2గంటల మధ్య ముగుస్తుంది.ఈ కార్తీకమాసములో అదీ కార్తీక పౌర్ణమి రోజు జరిగే సత్యదేవుని గిరి ప్రదక్షిణ లో పాల్గొంటే రత్నగిరిపై కొలువైన దేవతా మూర్తుల అనుగ్రహమును పొందుతారని భక్తుల విశ్వాసము.కావున అధిక సంఖ్యలో భక్తులు శ్రీ సత్యదేవుని గిరిప్రదక్షిణలో పాల్గొని శ్రీ స్వామివారి కరుణాకటాక్షములకు పాత్రులు కాగలరని దేవస్థానం ఈవో వి.త్రినాధరావు కోరారు.

## స్టీల్ ప్లాంట్‌ను ప్రవేటు పరం చేయరాదు



విశాఖ ఉక్కునగరంః నిర్వాసితులకు ఉపాధి లో 50 శాతం రిజర్వేషన్ ... ప్లాంట్ కు సొంత గనులు .... స్టీల్ ప్లాంట్‌ను ప్రవేటు పరం కాకుండా పరిరక్షించుకున్నామని పోరాటాలతో కార్మికులందరం కలిసికట్టుగా వున్నామని కార్మికులు తెలిపారు..... అలాగే ఎన్నో పోరాటాలు చేశామని అటువంటీ స్టీల్ ప్లాంట్ ను కాపాడడంలో పాలకులు సహకరించాలని కార్మికులు... యూనియన్ నాయకులు అనకాపల్లి ఎంపి సత్యవతమ్మకు విశాఖ ఎంపీ ఎం వి వి సత్యనారాయణకి వినతిపత్రం సమర్పించారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం బడ్జెట్‌లో 1150 కోట్లు కేటాయింపు



*( మొదటి పేజీ తరువాయి )*

మాటకు కట్టుబడిన ముఖ్యమంత్రి అగ్రిగోల్డ్ బాదితులకు న్యాయం చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి అయిన తక్కువ సమయంలోనే అగ్రిగోల్డ్ బాదితులకు న్యాయం చేయడానికి ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఇదో గొప్పవిషయమన్నారు. గత 10 సంవత్సరాలలో 260 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని, ఒక ప్రైవేట్ సంస్థ చేసిన మోసానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించడం ఒక గొప్ప విషయమని తెలిపారు. జిల్లాలో 40 కోట్ల రూపాయలతో 52 వేల మంది కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. పిల్లలందరిని పాఠశాలలకు పంపిస్తే తల్లి బ్యాంకు ఖాతాలోని నేరుగా ఆర్థిక సహాయంను ప్రభుత్వం వేస్తుందని చెప్పారు. వచ్చే 5 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అక్షరాస్యతలో నంబర్ వన్ గా నిలవాలన్నారు. విద్యద్వారానే ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెంతుతాయని తెలిపారు. జివియంసి పరిదిలో సుమారుగా 2 లక్షల వరకు మహిళలు గృహాలకు దరఖాస్తు చేసుకున్నారని, అర్హత గల ప్రతి ఒక్క పేదవారికి ప్రభుత్వం గృహాలు మంజూరు చేస్తుందని వివరించారు. నవరత్నాలైన డ్వాక్రా మహిళలకు ఋణాలు దశల వారీగా మాఫీ, విద్యార్థులకు ఫీజు రీఎంబార్స్ మెంట్, రైతులకు వైయస్ఆర్ భరోసా, ఫించన్లు పెంపు, తదితర పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే 4 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. ఒక్క జివియంసిలోనే 10 వేల 900 మందికి వార్డు సచివాలయ ఉద్యోగాలు ఇచ్చినట్లు వివరించారు. ఈ యేడాది జిల్లాలో 360 పాఠశాలలు బాగుచేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. దశల వారీగ మద్యపాన నిషేధం చేసి సంపూర్ణ మద్యపాన నిషేదం చేస్తుందని, మత్యకారులకు పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలియజేశారు. మత్యకారులకు డీజిల్ పై సబ్సిడి 6 రూపాయలు నుండి 9 రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. ఆటో యజమానులకు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. భూ ఆక్రమణలకు ముఖ్యమంత్రి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) వేసినట్లు తెలిపారు. భూ ఆక్రమణలకు గురైన బాదితులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. మహిళలకు ఎలాంటి అన్యాయం జరిగినా ఎంతటి వారైనా కఠినంగా చర్యలు ఉంటాయని చెప్పారు. ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉండగా ప్రైవేట్ సంస్థలో మహిళలు పెట్టుబడిపెట్టి మోసపోయారని, వారందరికీ న్యాయం చేసే దిశలో ముఖ్యమంత్రి కార్యరూపం దాల్చారన్నారు. దేశ చరిత్రలోనే ఒక ప్రైవేట్ సంస్థలో పెట్టుబడిపెట్టి మోసపోయిన మహిళకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించడం గొప్పవిషయమన్నారు. నవరత్నాలులో 80 శాతం అమలు చేసినట్లు పేర్కొన్నారు. వైయస్ఆర్ రైతు భరోసా, డ్వాక్రా మహిళలకు ఋణాలను దశల వారీగ మాఫీ, అమ్మఒడి, తదితరమైనవి అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ నవరత్నాలు అమలుతో పాటు అగ్రిగోల్డ్ బాదితులకు న్యాయం జరుగుతుందన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల ఉద్యోగాలు 23 వేల మంది ఒక్క విశాఖపట్నం జిల్లాలోనే ఉన్నారన్నారు. వీరి ద్వారానే అర్హత గల ప్రతీ కుటుంబానికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. సర్వీసు కమీషన్ ద్వారా గ్రామ కార్యదర్శుల ఉద్యోగాలు శాశ్వత ప్రాతిపదికన పూర్తి పారదర్శకంగా వీరికి కౌన్సిలింగ్ చేసి నియమించినట్లు తెలిపారు. వైయస్ఆర్ ఆసరా, ఆటోయజమానులకు ఆర్థిక సహాయం, వైయస్ఆర్ రైతు భరోసా, తదితర పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర బడ్జెట్ లో 1150 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించడమైనదని, 10 వేల రూపాయలు లోపల ఉన్న డిపాజిట్ దారులు జిల్లాలో సుమారు 52 వేల మంది ఉన్నారని, జిల్లా జడ్జి ద్వారా క్షుణ్ణంగా పరిశీలించి, విచారణ తరువాతే డిపాజిట్ దారుల ఖాతాలోని నేరుగా వెలతాయన్నారు. నెల లేదా రెండు నెలల తరువాత 10 వేలు నుండి 20 వేల రూపాయలు లోపల ఉన్న డిపాజిట్లకు చెల్లింపులు జరుగుతాయని చెప్పారు. రాబోయే రోజుల్లో న్యాయ వాదుల పట్టాలు అందుకున్న మొదటి మూడు సంవత్సరాలు న్యాయవాదులకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రతి నెల ప్రభుత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు. మత్సకారులకు డీజిల్ పై సబ్సిడీ 6 నుండి 9 రూపాయలకు పెంచడమైనదని, వేటకు వెల్లని సమయంలో 4 వేల రూపాయల నుండి 10 వేల రూపాయలకు పెంచినట్లు వివరించారు. ఇళ్ల స్థలాలు లేని వారికి ప్రభుత్వం ఉగాదికి ఇళ్ల స్థలాలు పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబూరావు మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో నేను ఉన్నాను.. నేను విన్నాను.. నేను చూసాను.. అని ముఖ్యమంత్రి చెప్పారని, ముఖ్యమంత్రి పేదల పక్షపాతి అని, ఒక ప్రైవేటు సంస్థ చేసిన మోసానికి అగ్రిగోల్డ్ బాధితుల జీవితాల్లో ముఖ్యమంత్రి వెలుగు నింపుతున్నారన్నారు. జివియంసి కమీషనర్ డా. సృజన మాట్లాడుతూ సామాజిక న్యాయంలో భాగంగా ముఖ్యమంత్రి ప్రభుత్వం ద్వారా చేసిన ఈ సహాయం అగ్రిగోల్డ్ బాదితులందరికి ఇదొక గొప్ప విషయమన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలని చూస్తుందన్నారు. అనంతరం అగ్రిగోల్డ్ బాదితులకు మంత్రి చెక్కులను పంపిణీ చేశారు. అంతకు ముందు జ్యోతి వెలిగించి ఈ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్-2 ఎం.వి. సూర్యకళ, డిఆర్డిఎ పిడి విశ్వేశ్వరరావు, డ్వామా పిడి సందీప్, జివియంసి యుసిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### భగ్గుమన్న అసంతృప్తి

చిలీలో చెలరేగుతున్న ఆందోళనలు నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థికవిధానాల ఫలితాలు ఎట్లా ఉంటాయో ఎత్తిచూపుతున్నాయి. మూడు వారాల పాటు చెలరేగి సద్దుమణిగినట్టు కనిపించిన ఆందోళనలు దేశాధ్యక్షుడు పినేరా రాజీనామా చేయబోనని ప్రకటించడంతో మళ్లా భగ్గుమన్నాయి. ఆందోళన బాటపట్టిన ప్రజలు పినేరా రాజీనామాను మాత్రమే కోరడం లేదు. దేశంలో అమలు జరుగుతున్న ఆర్థికవిధానాలను మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఒక చిన్న నిరసన భారీ ఆందోళనగా మారడం పరిస్థితి తీవ్రతను సూచిస్తున్నది. గత నెల మొదట్లో ప్రభుత్వం రద్దీ సమయంలో మెట్రో ప్రయాణ చార్జీలను పెంచింది. దీంతో విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ నిరసనలపై ఆర్థికమంత్రి స్పందిస్తూ చార్జీలు భారం అనుకునేవారు కొంచెం ఉదయమే లేచి వెళ్ళ వచ్చు అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్య మూలంగా విద్యార్థులలో ఆగ్రహం భగ్గుమన్నది. అసలు చార్జీలు చెల్లించకుండానే మూకుమ్మడిగా ఉచిత ప్రయాణాలు చేశారు. అవరోధాలను ధ్వంసం చేస్తూ మెట్రో స్టేషన్లలోకి ప్రవేశించారు. పోలీసులు వీరిని అడ్డుకోవడంతో వీధుల్లో నిరసనలు మొదలయ్యాయి. క్రమంగా విద్యార్థుల నిరసన అన్ని సామాజికవర్గాల ఆందోళనగా మారిపోయిం ది. సూపర్‌బజార్లను లూటీ చేయడం, పెట్రోలు బంకులను ధ్వంసం చేయడం మొదలైంది. రెండువారాల పాటు దేశం అట్టుడికిపోయింది. లూటీలు, దహనాలు, కాల్పులు తదితర ఘటనలన్నిటిలో దాదాపు ఇరువై మంది మరణించారు. వెయ్యిమందికిపైగా ఆస్పత్రిపాలయ్యారు. పినే రా రాజీనామా చేయాలనేది ప్రజలు చేస్తున్న డిమాండ్లలో ఒకటి. ఆయన రాజీనామా చేయబోనని ప్రకటించడంతో మళ్ళా నిరసనలు, ప్రదర్శనలు మొదలయ్యాయి.

ఇటీవలికాలం వరకు చిలీ ఆర్థికవ్యవస్థను బహు గొప్పదిగా ప్రశంసించారు. అత్యంత సుస్థిరమైన ఆర్థికవ్యవస్థగా చెప్పుకొచ్చారు. స్థూల ఆర్థిక కోణంలో చూస్తే చిలీ ఒక విజయవంతమైన ఆర్థికవిధానాలు అనుసరించే దేశం. రాగి ఉత్పత్తిలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న ది. లాటిన్ అమెరికాలోనే అత్యంత వేగవంతమై న వృద్ధిచెందే దేశం. లాటిన్ అమెరికాలోకెల్లా అతి పెద్ద మధ్యతరగతి గల దేశంగా గుర్తింపు పొందింది. ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి సూచిక ప్రకారం కూడా చిలీ లాటిన్ అమెరికా దేశాల్లో అగ్రస్థానంలో ఉన్నది. ప్రపంచ బ్యాంక్ లెక్కల ప్రకారం-పేదరికం భారీగా తగ్గిపోయిం ది. సరళీకృత వాణిజ్య విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయని భావించారు. స్వేచ్ఛా మార్కెట్ వ్యవస్థలో సాధారణంగా కనిపిం చే విపరీత వృద్ధి- మాంద్య చక్రం నుంచి బయటపడిన దేశంగా ఆర్థికవేత్తలు చెబుతుంటారు. అయినా మరి ఈ సామాజిక అనిశ్చితి ఎందుకు చెలరేగినట్టు? ఆర్థికాభివృద్ధి జరిగింది కానీ సంపద కొద్ది మంది చేతిలోనే కేంద్రీకృతమైంది. ఆర్థికవేత్తల అంకెలకు అందని సామాజిక వాస్తవికతలు బయట చెప్పుకుంటున్న దానికి భిన్నంగా ఉన్నాయి. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోయా యి. అభివృద్ధి ఫలాల సమపంపిణీ జరుగడం లేదు. 36 దేశాల ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ (ఓఈసీడీ)లో అత్యధిక అసమానతలు ఉన్నది చిలీలోనే. మార్కెట్ అనుకూల విధానాలు ప్రైవేటు రంగానికి ఊతం ఇచ్చాయి. పెట్టుబడులను పెంచాయి. కానీ ప్రజల సంక్షేమం కోసం ఖర్చుపెట్టే స్థితిని ప్రభుత్వం కోల్పోయింది. చిలీ సంక్షేమ విధానాల్లో అట్టడుగు నుంచి రెండవ స్థానంలో ఉన్నది. పేదరికం సమాజంలో అనిశ్చితిని సృష్టించే స్థాయికి చేరుకున్నది. ఆ ఫలితమే ఈ ఆందోళనలు. ఆర్థిక మందగమనం, కరెన్సీ విలువ తగ్గుదల అట్టడుగు ప్రజల ఆర్థికపరిస్థితిని మరింత దిగజార్చింది. స్వయం ఉపాధిరంగంలో భద్రత కరువైంది. ప్రజల రుణభారం పెరిగిపోయింది. 1980 దశకంలో విద్యారంగాన్ని ప్రవేటీకరించిన తర్వాత ప్రపంచంలోనే అత్యధిక ఫీజులు చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడ్డది. దీంతో విద్యార్థులు విద్యారుణాలు తీసుకున్నారు. కానీ నిరుద్యోగ, చిరుద్యోగాల మూలంగా చెల్లించలేని పరిస్థితి కలిగింది. విద్య, వైద్యం, రవాణా రంగాలను ప్రైవేటు పరం చేయడంతో ప్రజలపై భారం పెరిగింది. పింఛన్లకు కూడా ప్రైవేట్ రంగంపై ఆధారపడవలసి వస్తున్నది. అవినీతి పెరిగిపోయింది. పినోచెట్ సైనిక పాలనలో అన్నిరంగాల ప్రైవేటీకరణ జరిగిం ది. ఆ తర్వాత ప్రభుత్వాలు వామపక్ష పాలనగా చెప్పుకుంటున్నప్పటికీ అవే ఆర్థికవిధానాలను కొనసాగించాయి. ఈ పరిస్థితులన్నీ ప్రజలలో అసంతృప్తికి దారి ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దిగజారుతున్న ఆర్థికపరిస్థితిని ఆర్థికవేత్తలు పసిగట్టలేకపోయారు. మీడియా కూడా సామాజిక పరిస్థితులను ప్రతిబింబించలేకపోయింది. ఈ ఆందోళనల మూలంగా దేశాధ్యక్షుడు కార్పొరేట్ సంస్థల పన్నుకోతను విరమించుకున్నారు. ప్రజాగ్రహాన్ని చల్లార్చడానికి ఎనమండుగురు మంత్రులను తొలిగించారు. కొన్ని ఉపశమనాలను ప్రకటించడానికి కూడా సిద్ధమయ్యారు. కానీ ప్రజలు సం తృప్తి చెందడంలేదు. ప్రభుత్వ సొమ్మును వెచ్చిస్తామని అంటున్నారు,

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

### శాసన సభాపతి తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం : ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస క్యాంపు కార్యాలయంలో సభాపతి గురువారం స్పందన కార్యక్రమంను నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారంలో ముందుంటామని ప్రజలకు భరోసా కల్పించారు. ఆమదాలవలస నియోజకవర్గంతోపాటు పలు ప్రాంతాల నుండి ప్రజలు వినతులను సమర్పించారు. అగ్రీ గోల్డు డిపాజిటుదారులతోపాటు వివిధ సమస్యలపై అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. స్పందన కార్యక్రమంను ప్రాధాన్యతను ఇచ్చి ప్రభుత్వం చేపడుతోందని పేర్కొన్నారు. స్పందన కార్యక్రమాన్ని పర్యవేక్షించుటకు ప్రత్యేకంగా ఐఏఎస్ అధికారులను నియమించడం జరిగిందని సభాపతి తెలిపారు. సామాజిక సమస్యలు మాత్రమే కాకుండా వ్యక్తిగత సమస్యలపైనా దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు. వ్యక్తిగత సమస్యలను పరిగణనలోకి తీసుకోవడంలో ప్రాధాన్యతను ఇస్తామని ఆయన స్పష్టం చేసారు. అధికార యంత్రాంగం పారదర్శకంగా సమస్యలను పరిష్కరించుటకు కృషి చేయాలని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వం జవాబుదారీతనం వహించే కార్యక్రమం స్పంధన కార్యక్రమం అన్నారు. వినతులలో ఆర్థిక, ఆర్థికేతర అంశాలను విభజించాలని తదనుగుణంగా త్వరితగతిన పరష్కరించుటకు అవకాశం కలుగుతుందని సీతారాం పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారంలో పైరవీలు లేవని స్పష్టం చేసారు. ప్రతి వ్యక్తి సమస్య పరిష్కారం కావాలనే గట్టి సంకల్పంతో చేపట్టిన కార్యక్రమం అన్నారు. ప్రతి 15 రోజులకు గురువారం రోజున స్పందన కార్యక్రమం నిర్వహిస్తామని, ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని ఆయన అన్నారు. అందిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం ఉండాలని ఆ దిశగా అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజల్లో సంతృప్తి కలగాలని పేర్కొన్నారు. అందిన వినతులపై సమీక్షలు నిర్వహించి సకాలంలో నాణ్యమైన పరిష్కారం ప్రతి అర్జీకి లభించే విధంగా కృషి చేస్తామన్నారు.

ఈ సందర్భంగా ప్రతి మండలానికి ఒక కౌంటర్ చొప్పున ఏర్పాటు చేసి ప్రజల నుండి వినతులను నమోదు చేసారు.

ఈ స్పందన కార్యక్రమంలో జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీరు బి.రాంబాబు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ పి.వేణుగోపాల్, వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు కె. శ్రీధర్, సహాయ సంచాలకులు ఆర్.రవి ప్రకాష్, తహశీల్దార్ రాంబాబు, వివిధ శాఖల అధికారులు, మండలాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 9 వ తేదీ, రెండవ శనివారం రైతు భరోసాపై ప్రత్యేక స్పందన..... ఆర్డీవో గోవిందరావు



నర్సీపట్నం : ఈ నెల 9వ తేదీ రెండవ శనివారం రైతు భరోసా పై ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రెవిన్యూ డివిజనల్ అధికారి రోణంకి గోవిందరావు విజయభాను ప్రతినిధి కి తెలిపారు .

గురువారం ఉదయం రైతు భరోసా, మరియు గృహ నిర్మాణ శాఖ పై నర్సీపట్నం డివిజన్ పరిధిలో గల తాసిల్దారులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నవరత్నాల లో భాగంగా వైఎస్ఆర్ రైతు భరోసా పథకానికి సంబంధించి అర్హులైన రైతులందరికీ పథకాన్ని అందించే విధంగా చర్యలు తీసుకునేందుకు వీలుగా నవంబర్ 9వ తేదీ రెండవ శనివారం అన్ని మండల తాసిల్దార్ కార్యాలయం లలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రైతుల , మరియు కౌలు రైతుల సమస్యలను, సందేహాలను తీర్చేందుకు ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజాసాధికార సర్వేలో పేరు లేకపోయినా ,వెబ్ లాండ్ లో నంబర్లు సరిగా లేకపోవడం, పట్టాదార్ పాస్ పుస్తకం లో ఉన్న బ్యాంకు ఖాతాలు ఆధార్ సీడింగ్ కాకపోవడం, ,మరియు ఇతర ఏమైనా కారణాలచేత పేర్లు నమోదు కాని వారు , అంతేకాక పట్టాదారు పాసు పుస్తకాల లో మరణించిన వారి పేర్లు తొలగింప పడకుండా ఉండి , వారికి సంబంధించిన వారసులు తమ పేర్లను నమోదు చేసుకోవడానికి వీలుగా దరఖాస్తులను అందజేయ వచ్చు నన్నారు. కాబట్టి అర్హులైన రైతులు తమ సంబంధిత మండల తాసిల్దార్ కార్యాలయాలలో వారి సమస్యలను, సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా ఆర్డీవో విజ్ఞప్తి చేశారు.

## కార్మిక నేత రమేష్‌కు ఘననివాళి



అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురం సిఐటియు కార్యాలయంలో గురువారం కార్మిక నేత రమేష్ కు 2 వ వర్థంతి సందర్భంగా ఘననివా ళర్పించారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము , మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు ,అంగన్వాడీ,ఆశ వర్కర్లు ,మిడ్డేమిల్స్ ,సెజ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు .

## కవి సమయం

### కష్ట నష్టాలు

కష్ట నష్టాలెదురైనప్పుడు
నిరాశా నిస్పృహల్లో కొట్టుమిట్టాడడం
వైరాగ్య ధోరణి నవలంబించడం అవివేకం
సమస్యల సుడి గుండం నుండి
బయట పడేందుకు ఆశావహ ధృక్పధం తో ,
ఆత్మ విశ్వాసాన్ని కూడ గట్టుకొని
ముందడుగు వేస్తే విజయ ప్రాప్తం తధ్యం
ఎంతవారలకైనా కష్టాలు అనివార్యం
కష్టాలెదురవని జీవితం ఉప్పులేని కూర వంటిది
కష్టాలను చిరునవ్వుతో భరించే
సహన శక్తి అలవర్చుకోవడం అత్యావశ్యకం
జీవితమంతా కష్టాలెదురైనా
వాటినధిగమించి విజయం సాధించిన
హరిశ్చంద్రుడు, గౌతమ బుద్ధుడు వంటి
మహనీయులు మనకు స్ఫూర్తిదాయకం

...రచయిత
సి.ప్రతాప్

## పంచాంగం


మాసం : కార్తీక శుద్ధ : తిథి : ఏకాదశి ఉ.11.47; పూర్వాభాద్ర ప.12.37; రా.వ.11.15ల 1.01.

శుక్రవారం 08-12-2019

**మేషం** :కోర్టు వ్యవహారాలలో ప్లీడర్లు చికాకులను ఎదుర్కొంటారు. ప్రభుత్వ సంస్థలలోనివారు మార్పులకై చేయు ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు సమస్యలు తలెత్తినా తెలివితేటలతో పరిష్కరించగలుగుతారు. మీ సంతానం, పెద్దల ఆరోగ్యంలో మెలకువ అవసరం. ఐరన్, సిమెంట్, కలప, వ్యాపారస్తులకు అనుకూలం. **వృషభం** : ఏజెంట్లకు, బ్రోకర్లకు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మిశ్రమ ఫలితం. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. గత స్మృతులు జ్ఞప్తికి వస్తాయి. బ్యాంకింగ్ అధికారులతో సంభాషించేటప్పుడు జాగ్రత్త వహించండి. ఉద్యోగస్తులు అధికారులతో సంభాషించేటప్పుడు మెలకువ అవసరం. నూతన వ్యాపారాలకు శ్రీకారం చుట్టగలరు. **మిథునం** : కోర్టు వ్యవహారాలలో చికాకులను ఎదు ర్కొంటారు. నూతనంగా పరిచయమైన వ్యక్తులపట్ల మెలకువ అవసరం. దంపతుల మధ్య కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. వృత్తి, ఉద్యోగాలందు ఉన్నవారికి ఆదాయం బాగుంటుంది. మీ ప్రియతముల పట్ల, ముఖ్యులపట్ల శ్రద్ధ పెరుగుతుంది. **కర్కాటకం** : రాజకీయాలలోని వారు ఆచి తూచి వ్యవహరించాల్సి ఉంటుంది. వాహనాలు, విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు సంభవం. కష్ట సమయంలో బంధువులు అండగా నిలుస్తారు. ప్రముఖులతో చర్చలు జరపుతారు. స్త్రీలు అపరిచిత వ్యక్తులపట్ల మెలకువ అవసరం. ఆలయాలను సందర్శిస్తారు. **సింహం** : ఉద్యోగస్తులకు బాధ్యతలు అధికం అవుతాయి. రావలసిన ధనం కొంత ముందు వెనుకలుగానైనా అందుతుంది. వాహనం ఇతరులకు ఇచ్చి ఇబ్బందులను ఎదుర్కొంటారు. సంఘంలో మీ కీర్తి, ప్రతిష్టలు ఇనుమడిస్తాయని చెప్పవచ్చు. వైద్యులకు మెలకువ అవసరం. బంధుమిత్రుల రాకపోకలు పెరుగుతాయి. **కన్య** : కాంట్రాక్టర్లకు సదవకాశాలు లభించినా ఆర్థిక ఒత్తిడి ఎదుర్కొనక తప్పదు. మీ సంతానం మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. ఉద్యోగస్తులు అధికారులతో సంభాషించేటప్పుడు మెలకువ అవసరం. నూతన వ్యాపారాలకు శ్రీకారం చుట్టండి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. నిరుద్యోగులు సదవకాశాలను జారవిడచుకుంటారు. **తుల** : స్త్రీలకు ఆరోగ్యంలో చికాకులు తలెత్తినగానీ నెమ్మదిగా సమసిపోతాయి. హామీలు ఉండుట మంచిది కాదని గమనించండి. స్పెక్యులేషన్ చేయువారికి నూతన ఆలో చనలు స్ఫురిస్తాయి. ఆడిటర్లకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది. హోటల్, తినుబండారాల వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. **వృశ్చికం** : బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారంలో మెలకువ వహించండి. ఇతరుల ఆంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోకండి. శత్రువులపై విజయం సాధిస్తారు. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృపి ్తకరంగా సాగుతాయి. తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కోక తప్పదు. **ధనుస్సు** :రాజకీయాలలోని వారికి స్నేహ బృందాలు అధికమవుతాయి. సోదరీ, సోదరుల మధ్య చిన్న అభిప్రాయ బేధాలు తలెత్తవచ్చు. రుణ ప్రయత్నాలు వాయిదా పడతాయి. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రముఖులతో సంప్రదింపులు జరపుతారు. మధ్యవర్తిత్వంవల్ల ఇబ్బంది పడతారు. ఖర్చులు అధికం. **మకరం** : ప్రింటింగ్, స్టేషనరీ రంగాలపట్ల ఏకాగ్రత వహిస్తారు. కాంట్రాక్టర్లకు ఊహించని సమస్యలు తలెత్తినా పరిష్కరించుకో గలుగుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నప్పటికీ ఏకాగ్రత వహించలేరు. క్రయ, విక్రయ రంగాలలోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. తొందరపడి వాగ్దానాలు చేసి సమస్యలను తెచ్చుకోకండి. **కుంభం** : దంపతుల మధ్య కలహాలు తలెత్తుతాయి. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా నడుస్తాయి. మీ సంతానం కోసం ధనం అధికంగా వ్యయం చేస్తారు. బంధుమిత్రులతో కలిసి ఆలయాలను సందర్శిస్తారు. కొబ్బరి, పండ్లు, పూలు, చల్లని పానీయ వ్యాపారులకు లాభ దాయకంగా ఉంటుంది. **మీనం** :నిరుద్యోగులకు ఇంటర్వ్యూలలో మెలకువ అవసరం. క్రయ విక్రయ రంగాల లోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. తలపెట్టిన పనిలో సఫలీ కృతులు కాగలరు. దూర ప్రాంతాలకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు సంతృప్తి కానవస్తుంది. పాత వ్యవహారాలు పరిష్కార మార్గంలో నడుస్తాయి.

## రాజసం ఉట్టిపడే రాతి నిర్మాణాలు

## సంకీర్తన



త్రికుటేశ్వరాలయం

సూర్యాపేటకు తొమ్మిది కిలోమీటర్ల దూరంలో ఉన్న పిల్లలమర్రిలో కాకతీయుల కాలంలో జీవం పోసుకున్న దేవాలయాలు, శిల్పకళా సంపద.. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తున్నాయి. బౌద్ధ మతానికి సంబంధించిన ప్రతిమలను, జీవిత ఘట్టాలను, జ్ఞానోదయ చిత్రాలతోపాటు శాంతి చిహ్నాలు తదితర సన్నివేశాలు, ఆరామ కుడ్యాలపై ఎంతో అద్భుతంగా చెక్కబడ్డాయి. బౌద్ధ శిల్పకళలో సహజ సుందర దృశ్యాలకు, పశు పక్షాదులకు కూడా స్థానం లభించింది. అయితే మత ప్రచారానికి తోడ్పడే విధంగా అది రూపాంతరం చెందింది. ఉత్తర దక్షిణ శిల్పకళా సంస్కృతుల సమ్మేళనంతో కొత్త తరహా శిల్పకళను ఇక్కడ ప్రవేశపెట్టిన ఘనత కాకతీయులకే దక్కింది. క్రీ.శ.1000 నుంచి 1324 వరకు కాకతీయరాజులు ఆంధ్రదేశాన్ని పరిపాలించారు. ఇదే కాలంలో వారి సామంతులుగా, మాండలికులుగా నల్లగొండను పాలించిన రేచర్ల వంశస్థులు ఈ తరహా శిల్పాలను ఆదరించారు. వీటిలో భాగంగానే పిల్లలమర్రి, పెన్‌పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామాల్లో నిర్మించిన దేవాలయాలు శిల్పుల మేధాశక్తి, కళలకు ప్రతీకలుగా చెప్పవచ్చు. ఒకవైపు కాకతీయ సామ్రాజ్య సంరక్షణకు యుద్ధాలు చేస్తూనే మరోవైపు శిల్పకళను ప్రోత్సహించడం వారి బహుముఖ ప్రజ్ఞాపాటవాలకు నిదర్శనం. ఆనాటి శిలలపై నగ్న దృశ్యాలు, సౌందర్య కుసుమాలు తదితర దర్పణంలాంటి చెక్కడాలు కళ్లను మైమరిపిస్తాయి.

**త్రికుటేశ్వరాలయం**

పిల్లలమర్రి గ్రామం ఉన్న త్రికుటేశ్వరాలయాన్ని కాకతీయుల రాజు అయిన రేచర్ల నామిరెడ్డి క్రీ.శ.1202లో నిర్మించారు. దుందుభి నామ సంవత్సరం చైత్రశుద్ధ ఏకాదశి శనివారం నాడు రాజు తన పేర నామేశ్వరలింగం ప్రతిష్ఠించి పూజాధికారులకు, దూపదీప నైవేద్యాలకు భూదానం ఇచ్చారు. ఈ విషయం వివరిస్తూ అక్కడ శాసనం కూడా రాయించారు. అదే ఆలయంలో మూడు శివాలయాలు ఏర్పాటు చేశారు. నామిరెడ్డి పేరు మీద నామేశ్వరాలయం మొదటిది కాగా, రాజు తన తల్లి పేరు మీద కాచేశ్వర, తండ్రి పేరున కామేశ్వర లింగాలను దేవాలయంలో ప్రతిష్ఠించాడని శాసనంలో ఉంది.

**దేవాలయాలతోపాటు పెద్దచెరువు**

పిల్లలమర్రిలో శిల్పకళా సంపద ఉట్టిపడే దేవాలయాలే కాదు.. త్రికుటేశ్వరాలయానికి అతి సమీపంలో పెద్ద చెరువు కూడా ఉంది. మూసీ నదిలో నీళ్లున్నంత కాలం ఆ చెరువులో జలకళ ఉట్టిపడుతుంది. **800 ఏళ్ల నాటి బావి**

ఎరుకేశ్వరాలయ ఆవరణలో 800 సంవత్సరాల క్రితం బేతిరెడ్డి భార్య ఎరుకసాని తాగునీటి కోసం తవ్వించిన బావి ఇప్పటికీ ఉంది. ఎంతటి వర్షాభావ పరిస్థితులు నెలకొని కరువు వచ్చినా ఆ బావిలో నీరు ఇంకిపోలేదని గ్రామస్తులు చెబుతున్నారు.

**త్రికుటాలయంలో ఆసక్తికరమైన నంది**

త్రికుటేశ్వరాలయంలో శివలింగాలను కాపాడేందుకు రేచర్ల నామిరెడ్డి నంది విగ్రహాన్ని చేశారు. ఆ నంది మూడు శివలింగాలను కాపాడుతున్నట్లు అనిపిస్తుంది. మూడింటిలో ఏ శివలింగం ముందు నిలబడి చూసినా నంది దాని వైపే చూస్తునట్లుగా కనిపిస్తుంది. అక్కడకు వచ్చే భక్తులు మూడు లింగాలను దర్శించుకొని వెళ్తుంటారు.



త్రికుటాలయంలో ప్రత్యేక నంది విగ్రహం

**డాక్యుమెంట్ పడిపోయినది**

యానాం పెదపూడి వీధికి చెందిన మన్నె నాగేశ్వరరావు, S/o. చంద్రరావుకు చెందిన ల్యాండ్ డాక్యుమెంట్ నెం. 240/1988, సర్వే నెం. 942 పి.టి. పడిపోయినది. అక్టోబర్ 29వ తేదీన ఇంటివద్ద నుండి ఆఫీసు పని నిమిత్తం మోటారు వాహనంపై వెళుతుండగా బాలయోగి రోడ్డు మార్గంలో పరిపాలనాధికారి వారి కార్యాలయ సమీపంలో పడిపోయినది. ఇది ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాము.

మన్నె నాగేశ్వరరావు
S/o. చంద్రరావు
డోర్ నెం. 8-8-031,
పెదపూడి వీధి
యానాం.
సెల్ నెం: 9866488285

## భీమిలి ఉత్సవాలలో భాగంగా
# కబడ్డీ, వాలీబాల్, ముగ్గుల పోటీలు

భీమునిపట్నం: రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బుదవారం భీమిలి ఉత్సవాలలో భాగంగా గురువారం తగరపువలస లో స్థానిక జెడ్పీ హై స్కూల్ లో కబడ్డీ మరియు వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. నిర్వహించిన ఆటలు పోటీలో కబడ్డీ క్రీడలో విజేతగా నిలిచిన జెడ్పీ హై స్కూల్ (బాయ్స్), అలాగే వాలీబాల్ పోటీలో విజేతగా భీమిలీ పిఎన్ఎం హై స్కూల్ (బాయ్స్).

అలాగే భీమిలిలో సాయంత్రం మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు.ఈ పోటీలను మంత్రి అవంతీ శ్రీనివాసరావు, నాయ కులు తిలకించారు. ఈ యొక్క కార్య క్రమంలో అదికారులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదర్స్ హింది ప్రేమీ మండలి ఆద్వర్యంలో సి.వి.రామన్ జయంతి

భీమునిపట్నం: స్థానిక ఆదర్స్ హింది ప్రేమీమండలి కార్యాలయంలో వ్యవస్థాపక అద్యక్షులు కాళ్ళ సూర్య రామకృష్ణారావు అద్యక్షతన సి వి రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన జీవిత విశేషాలు గురించి విద్యార్థులకు వివరించారు.

# దేవరాపల్లి పీహెచ్‌సిలో టెలీ మెడిసిన్ సేవలు ప్రారంభం



దేవరాపల్లి : కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్ లో భాగంగా ఈ సంజీవని టెలీ మెడిసిన్ సేవలు (స్పోక్) ద్వారా హెల్త్ వెల్ నెస్ సెంటర్ల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని పిహెచ్సి వైద్యాధికారిని ఎస్. లలిత అన్నారు. ఈ టెలీ మెడిసిన్ సేవలు గురువారం ప్రారంభించారు. మొదటిగా కొల్లి సన్యాసమ్మ అను ఆమెకు మొదటిగా టెలీ మెడిసిన్ సేవలను అందించారు. అనంతరం వైద్యాధికారిని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఈ సేవలు ఇప్పటికే యాభై పీహెచ్సీలలో ప్రారంభించడం జరిగిందని రోగి సమస్యను కేజీహెచ్ వైద్యులకు తెలియజేసి వారికి మెరుగైనటువంటి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే మిషన్ ఇంద్రధనస్సు టీకాలు ఇంకా ఎవరు చేయించుకొని వారు ఉన్నారు. ఇప్పటికే మా వైద్య బృందం సర్వే చేయడం జరుగుతుందని, ఇంకా ఈ మిషన్ ఇంద్రధనస్సు టీకాలు వేయని వారు ఎవరైనా ఉన్నయెడల డిసెంబర్ మొదటి వారంలో ఈ టీకా లను వారికి అందించడం జరుగుతుందన్నారు.

## తెలుగు మీడియం కొనసాగించాలని
# ఫ్యాప్టో నాయకులు డిమాండ్




అనంతగిరి : రాబోయే విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో అన్ని ప్రాథమిక పాఠశాలలో అప్పర్ ప్రైమెరీ పాఠశాల తెలుగు మీడియం రద్దు చేయడం సరికాదని అనంతగిరి"ఫ్యాప్టో "ఒక ప్రకటనలో ఖండించారు జీవో నెంబర్ 81 రద్దు చేయాలని డిమాండ్ చేశారు అమలుకోసం తెలుగు మాత ృభాష కూని చేస్తున్నారని వారు ఆవేదన చెందారు తెలుగు మీడియం చదువుతున్న విద్యార్థులు ఒకేసారి ఆంగ్ల మాధ్యమం మార్చడం వలన వారి విద్యా ప్రమాణాలు దెబ్బతింటాయని వారు అన్నారు ఈ చర్య వల్ల గిరిజన విద్యార్థులు బడి మానేసిన ప్రమాదం వాటిల్లుతుందని వారు ఆవేదన చెందారు పేద గిరిజన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఉపాధ్యాయ సంఘాలు స్థానిక మండల విద్యాశాఖ అధికారి వెంకట రావు కు మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో ఉపాధ్యాయసంఘ నాయకులు రాంబాబు మల్లేశ్వరరావు, రఘు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE VIIth ADDITIONAL SENIOR CIVIL JUDGE: VISAKHAPATNAM
O.S. 1047/2018

**Between:**
**State Bank of India, RACPC-II, situated at NAD Kotha Road, Visakhapatnam, represented by its Manager.** **...Plaintiff.**

**And:**
**1.Sri. Parankusam. A.R.P Prasanna Kumar**
**2.Sri. P.V. Ramana Rao** **...Defendants.**

**Notice to Defendants**

**To)**
**1). Sri. Parankusam A.R.P Prasanna Kumar S/o. Sri. P.V. Ramana Rao, D.No.65-5-23, Plot No. MIG 1/23, Gullalapalem Colony, Sriharipuram, Visakhapatnam-530011.**
**2). Sri. Sri. P V. Ramana Rao F/o. A.R.P.Prasanna Kumar D.No.65-5-23, Plot No. MIG 1/23, Gullalapalem Colony, Sriharipuram Visakhapatnam-530011**

Take notice that the above named Plaintiff Bank filed the suit against both of you for recovery of **Rs.4,88,806/ -(Rupees Four Lakhs Eighty Eight Thousand and Hundred and Six only)** with interest and costs. The same is posted for your appearance before the captioned court on **02-12-2019 at 10.30 A.M.,** either in person or through an advocate. Failing which you will be set exparte and the matter will be decided in your absence on merits.

**A.PRASADA RAO** B.Com..B.L.,
**Advocate,**
**Visakhapatnam.**
**Cell No:9849121666**

Visakhapatnam.
Date: 04-11-2019

IN THE HONOURABLE COURT OF THE VIIth ADDITIONAL SENIOR CIVIL JUDGE: VISAKHAPATNAM
O.S. 1045/2018

**Between:**
**State Bank of India, RACPC-II, situated at NAD Kotha Road, Visakhapatnam, represented by its Manager.** **...Plaintiff.**

**And:**
**Kumari. Mandapati Sirichandana**
**2.Sri. Mandapati Vijaya Varma** **...Defendants.**

**Notice to Defendants**

**To)**
**1). Kumari. Mandapati Sirichandana D/o.Sri.Mandapati Vijaya Varma, Flat No.FF-3, Prathyusha Enclave, Srinagar, Official Colony, Visakhapatnam-530026.**
**2). Sri. Sri.Mandapati Vijaya Varma F/o.Sirichandana Flat No.FF-3, Prathyusha Enclave, Srinagar, Official Colony, Visakhapatnam-530026.**

Take notice that the above named Plaintiff Bank filed the suit against both of you for recovery of **Rs.3,09,200/-(Rupees Three Lakhs Nine Thousand and Two Hundred only)** with interest and costs. The same is posted for your appearance before the captioned court on **02-12-2019 at 10.30 A.M.,**either in person or through an advocate. Failing which you will be set exparte and the matter will be decided in your absence on merits.

**A.PRASADA RAO** B.Com..B.L.,
**Advocate,**
**Visakhapatnam.**
**Cell No:9849121666**

Visakhapatnam.
Date: 04-11-2019

IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE, AT : VISAKHAPATNAM
O.S.16 / 2019

Between :
Gunusetti Narasingha Guptha and 2 others .....Plaintiffs
And
Gunusetti Satyanarayana Murthy and 4 others ..Defendants

**SUMMONS**

To,

**DEFENDANT No. 2 :**
**Gunusetti Rajini,**
D/o. Satyanarayana Murthy, Hindu, Female, age 33 years, Residing at D.No. 6-51, Downstairs, Gopalapatnam, Main Road, Visakhapatnam.

Whereas, the above plaintiffs have filed the above suit seeking partition and such other reliefs, whereas, it is found to the satisfaction of Hon'ble Court that you have been evading consistently, the receipt of summons/notice in the above proceedings. Hence the Hon'ble Court was pleased to direct substituted service of summons by way of publication in this newspaper.

Take notice that in the above proceedings you are hereby directed to appear before the Hon'ble XII Addl. District Judge Court, Visakhapatnam on **20-11-2019 at 10:30 A.M** either in person or through an Advocate, failing which the hearing will take place in your absence.

(By the Order of the Hon'ble Court)
**YNS LAW CHAMBERS**
**Y.N. SRINIVAS & Co,** Advocates
Flat No.103, Girija Gopal Residency,
Subbalakshmi Nagar,
Visakhapatnam, Cell :9849664495

# కోతుల బారి నుండి కాపాడాలి

చీడికాడ : గ్రామంలో కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోతుల నుండి పంటలను రక్షించాలని కోరుతూ బంగారుమెట్ట పిఎసిఎస్ అధ్యక్షుడు సాయం రమేష్, డైరెక్టర్లు మెన్మల వాసు, గుడాల ఆనంద్‌లు, ఫీల్డ్ రెవెన్యూ అధికారి, ఫారెస్ట్ అధికారి, సెల్వం పంచాయితీ అధికారి కృష్ణకుమారిలను కలిసి వినతిపత్రం సమర్పించారు. వడ్డాది చిన అప్పన్నపాలెం, పి.భీమవరం, దిబ్బిడి, బంగారుమెట్ట, ఎల్బీపురం, లోపూడి, ఎల్.సింగవరం, పొట్టిదొర పాలెం, కొమాళ్ళపూడి, గంటికర్లాం గ్రామాలలో కోతులు తిష్ట వేసి పంటలను నాశనం చేస్తున్నాయన్నారు. రైతులు ఆహార పంటలను తగ్గించుకుని, సరుగుడు తోటలను సాగుచేసుకుంటున్నారని పేర్కొన్నారు. బిఎన్ రోడ్డు, కేబిరోడ్డులో రోజూ వందల సంఖ్యలో కోతులు సంచరిస్తూ ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోతులు కారణంగా మండలంలో వ్యవసాయ సాగు విస్తీర్ణం క్రమేపి తగ్గిపోతుందని ఆవేదన చెందారు. ఈ సమస్యను సీరియస్‌గా గుర్తించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను నాయకులు కోరారు.

## జిల్లా స్థాయి పరుగు పోటీలో
## చోడవరం కెజిబివి విద్యార్థినికి ద్వితీయస్థానం



చోడవరం : విశాఖలోని పెందుర్తి ప్రభుత్వ ఉనష్ణత పాఠశాలలో గురువారం నిర్వహించిన వై.యస్సార్ స్కూల్ గేమ్స్ జిల్లాస్థాయి అండర్-14, 400 మీటర్సు పరుగు పోటీలలో చోడవరం మండలం నర్సాపురం కె.జి.బి.వి, విద్యార్థిని కె.లతకు ద్వితీయస్థానం లభించినట్లు పాఠశాల ప్రత్యేక అధికారిణి పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినితో పాటు వ్యాయామ ఉపాధ్యాయురాలు బి.వరలక్ష్మిని అభినందించారు.

## రైతు భరోసాపై ప్రత్యేక స్పందన కార్యక్రమం
## అనంతగిరి తహశీల్ధార్ వెంకట వరప్రసాద్



అనంతగిరి : అనంతగిరి మండలంలోని రైతు భరోసా పథకంలో ఎవరికైనా బ్యాంకు లో వారి ఖాతాలో నగదుపడని రైతులకు రైతు భరోసా పథకం నిమిత్తం తే 9-11-19వ తేదీన ప్రత్యేక స్పందన కార్యక్రమం కలెక్టరు విశాఖపట్నం వారు మరియు సబ్ కలెక్టరు ఆదేశములు అనుసరించి, రైతు భరోసా లో సొమ్ము పడని రైతులు మరియు రైతు భరోసా అందని రైతులు వారి య్నొక్క ఆదార్ నెంబరు మరియు బ్యాంకు ఎకౌంటు నెంబరులు జెరాక్సు కాపీలుతో తె.9.11.2019దిన ప్రత్యేక మైన స్పందన కార్యక్రము నకు తీసుకు రావలసినదిగా అనంతగిరి తహసీల్దార్ వెంకట వరప్రసాద్ పత్రికల ద్వారా కోరడమైనది.

## విజ్ఞాన్ విద్యాలయం
# విద్యార్థులకు పతకాలు



భీమునిపట్నం : ఈ నెల 3 ఆదివారం వైజాగ్ స్టీల్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన మాథెమటిక్స్ 2 మెరిట్ అబాకస్ పోటీలో విజ్ఞాన్ విద్యాలయం స్కూల్ విద్యార్థులు పతకాలు గెలుచుకున్నట్లు ప్రిన్సిపాల్ ఎం. పద్మావతి తెలిపారు. ఆమె విలేఖరుల మాట్లాడుతూ విశాఖపట్నం నుండి 35 మంది విద్యార్థులు పాల్గొనగా 8 చాంపియన్ అవార్డులు, 6 బంగారు పతకాలు, 6 వెండి పత కాలు మరియు 3 కాంస్య పతకాలు సాధించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుంచి సుమారు 1000 మంది విద్యార్థులతో పోటీపడి 8 ఛాంపియన్ అవార్డులు ,15కు పైగా పథకాలు సాధించడం విజ్ఞాన్ విద్యార్థుల మేధస్సుకి నిదర్శనం అని అన్నారు. ఈ అసాధారణ విజయానికి గాను, విజ్ఞాన్ విద్యాలయానికి ఉత్తమ సహాయక పాఠశాల (బెస్ట్ సపోర్టింగ్ స్కూల్) అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, అబాకస్ కోచ్ పి.శ్రీ లక్ష్మి, ప్రిన్సిపాల్ ఎం. పద్మావతిని, విద్యార్థులందరిని అభినందించారు.

## మంత్రి మల్లాడికి పితృవియోగం

యానాం : యానాం నియోజకవర్గ ఎమ్మెల్యే పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తండ్రి మల్లాడి సూర్యనారాయణ 80 గురువారం మృతి చెందారు కాకినాడ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు పలువురు నాయకులు అధికారులు పలు సంఘాలకు చెందిన ప్రతినిధులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# జగనన్న ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు



అనకాపల్లి : అగ్రిగోల్డ్ బాధితులను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిహారం చెల్లించి ఆదుకున్నారని, పట్టణ అధ్యక్షులు మంద పాటి జానకిరామరాజు పేర్కొ న్నారు. గురువారం తన కార్యా లయంలో మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చెల్లింపులు చేశారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం భూములను కాజేసి అగ్రిగోల్డ్ బాధితులకు అన్యాయం చేయాలని చూసిందన్నారు. అప్పుడే బాధితులకు అండగా నిలిచి పోరాడిన జగన్ సంకల్ప యాత్రలో మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ మేరకు ఆయన రు. 250 కోట్లకు పైగా విడుదల చేశారన్నారు. మాటిస్తే మడమ తిప్పని నేతగా ప్రతి ఎన్నికల హామీని నెరవేర్చేందుకు క ృషి చేస్తున్నారన్నారు. లక్షల్లో ఉద్యోగాల కల్పన, పింఛన్ల పెంపు, రైతు భరోసా ఇలా అన్ని పథకాలతో అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని తెలిపారు. సూరిశెట్టి రమణ అప్పారావు, ఆళ్ల నాగేశ్వరరావు, సకల గోవింద్, జాజుల రమేష్, గైపూరి రాజు, పెతకం శెట్టి జగన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ విద్యార్థులకు కూడా ప్రతిభా పురస్కారాలు ఇవ్వాలి



విశాఖపట్నం సిటీ : అనేక సంవత్సరాలు నుంచి ప్రభుత్వ పదో తరగతి విద్యార్థులకు అందించే ప్రభుత్వ పురస్కారాలు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు కూడా అందించాలని ప్రైవేటు పాఠశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .గురువారం విజే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్ని పరీక్షల్లోనూ ప్రతిభ చూపించే రాష్ట్రాలుగా పేరుప్రతిష్టలు తీసుకు వచ్చారన్నారు. ఈ ప్రతిభా పురస్కారాలు ప్రభుత్వం విద్యార్థులకు మాత్రమే వర్తింప చేయడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్రంలో ప్రైవేట్ స్కూల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు యాజమాన్యాలు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 81 ప్రకారం అన్ని పాఠశాలలో వచ్చే ఏడాది నుంచి ఆంగ్ల మాధ్యమంలో బోధన జరుగుతుందని ప్రకటన జారీ చేయడం కాదన్నారు పేద విద్యార్థులకు ప్రాథమిక హక్కు కోల్పోయే అవకాశం ఉందని అన్నారు .విద్యార్థుల తల్లిదండ్రులు పుస్తకాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు లేవని పేర్కొన్నారు. తెలుగు మాధ్యమం లోకి మార్చు నిర్ణయాన్ని రద్దు చేసే నిమిత్తం ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు తీవ్ర నిరసన తెలుపుతున్న వారు రానున్న రోజుల్లో ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఘనంగా ముగిసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన




యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గంలో ప్రాంతీయ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన మూడు రోజుల అనంతరం ఘనంగా ముగిసింది స్థానిక మహాత్మాగాంధీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమానికి ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్ మీనా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఇటువంటి ప్రదర్శనలు నిర్వహించడం వల్ల విద్యార్థుల మేధస్సును పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు ఈనెల ఐదో తేదీన మహాత్మాగాంధీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రభుత్వ ప్రైవేటు ప్రాథమిక మాధ్యమిక పాఠశాలలు కళాశాల కు చెందిన విద్యార్థులు 209 ఎగ్జి బిట్స్ ను ప్రదర్శనలో ఉంచారు నాలుగు కేటగిరీల్లో విజేతలను ఎంపిక చేశారు విజేతలు పుదుచ్చేరి లో నిర్వహించే రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఈ ఎగ్జిబిట్స్ ప్రదర్శించనున్నారు మూడురోజులపాటు జరిగిన ఈ ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది విద్యాశాఖ అధికారి కాలే సాయి నా ధ్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన ఘనంగా ముగిసింది.

# ప్రపంచ వికలాంగుల దినోత్సవ పోస్టరు ఆవిష్కరణ

చోడవరం : చోడవరం పట్టణంలోని డిశెంబరు 3వ తేదీన జరిగే ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మండల వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దుగ్గిరాల రవికుమార్ తెలిపారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో సంఘ సభ్యులతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం పోస్టరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఎన్.గంగ పరమేష్, ఎస్. అనంత్, నాగ భూషణం, శంకర్‌రావు, కళ్యాణం తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ వికలాంగుల దినోత్సవం పోస్టరు ఆవిష్కరిస్తున్న దివ్యాంగుల సంఘం నాయకులు

# తెలుగు భాషను అంతమొందించొద్దు : డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి. మధు




అచ్యుతాపురం : తెలుగు భాషను అంతమొందించేలా 8 వ తరగతి వరకు పాఠశాలలన్నీ ఏకపక్షముగా ఇంగ్లీష్ మీడియంగా మార్చాలని జారీచేసిన జి ఓ నెం .81 ని ఉపసంహరించుకోవాలని ఫ్యాప్టో బాగ స్వామ్య సంఘం (డిటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి జి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . గురువారం స్థానిక మండల వనరుల కేంద్రం వద్ద ఫ్యాప్టో పిలుపు మేరకు చేపట్టిన నిరసనలో ఆయన పాల్గొని మాట్లాడారు . 1956 లో భాషా ప్రాతిపదికన ఏర్పడ్డ తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లోనే తెలుగు భాషను సమాధి కడుతున్న పాలకులను ప్రశ్నించకపోతే తెలుగు భాషకు మనుగడ ఉండదన్నారు .సక్సస్ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం పనితీరును సమీక్షించకుండా ప్రవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామన్న ఆలోచనతో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టే ఆలోచన మానుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి రాము , ఉపాధ్యాయులు మారిశెట్టి వెంకటప్పారావు , దోనీ నూకరాజు, రవి తదితరులు ఉన్నారు .

# వైయస్సార్ రైతు భరోసాపై

## ఈ నెల 9న తహశీల్ధార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం



చోడవరంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్ధార్ రవికుమార్

చోడవరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వై.యస్సార్ రైతు బరోసా పై ఈ నెల 9 రెండవ శనివారం తహసీల్దారు కార్యాలయం వద్ద ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు స్థానిక తహసీల్దారు రవికుమార్ తెలిపారు.

ఈ ప్రత్యేక గ్రీవెన్సు ద్వారా ఆధార్ సీడింగ్ నమో దులో తప్పొప్పుల సవరణ, ప్రజా సాధికార సర్వే, బ్యాంకు అకౌంట్ ఎంట్రీ తదితర సమస్యలపై వ్యవసాయశాఖ అధికారులతో కలసి ధర ఖాస్తులు స్వీకరించి, అదే రోజున పరిష్కరించడం జరుగు తుందన్నారు. ఈ అవకాశం ప్రతి ఒక్కరు వినియో గించుకోవాలని కోరారు.

# కార్మిక నేతకు ఘన నివాళి



కార్మిక నేత కామ్రేడ్ రమేష్‌కు నివాళులు అర్పించిన సిఐటియు నాయకులు

అనంతగిరి : గురువారం సీఐటీయూ, ఆధ్వర్యంలో కామ్రేడ్ రమేష్ 2వ వర్ధంతి సభ నిర్వహించారు ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు కళావతి గంగరాజు కా.రమేష్ కార్మి కుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారని ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐ టియు పి.మంజుల సుమిత్ర లక్ష్మీ చిలకమ్మ అప్పలస్వామి మూర్తి కొండలరావు మోస్య తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట సేవకులకు వైఎస్సార్ లైఫ్‌టైమ్ అవార్డులు

- ఏటా స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ప్రదానం
- రూ.10 లక్షల నగదు సహా సీఎం చేతుల మీదుగా సన్మానం
- 2020 సంవత్సరం నుంచి శ్రీకారం
- వచ్చిన నామినేషన్లను పరిశీలించి సిఫారసు చేయనున్న సెలక్షన్ కమిటీ
- సీఎందే తుది నిర్ణయం ఉత్తర్వులు జారీ

అమరావతి: వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారిని వైఎస్సార్ లైఫ్‌టైమ్ అవార్డులతో సత్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన.. ప్రజలకు విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించి ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ పురస్కారం కింద రూ.10 లక్షల నగదు బహుమతితోపాటు ముఖ్యమంత్రి చేతుల మీదుగా జ్ఞాపికను ఇచ్చి సత్కరిస్తారు. కాగా, ఏయే రంగాల్లో వారిని ఈ అవార్డుకు ఎంపిక చేస్తారో కూడా ప్రభుత్వం ప్రకటించింది. అవి..

### *ఏయే రంగాల్లో...*

ఏయే రంగాల్లో విశిష్ట ప్రజాసేవలు అందించిన వారిని ఈ అవార్డుకు ఎంపిక చేస్తారో కూడా ప్రభుత్వం పేర్కొంది. ఇందులో ముఖ్యమైనవి. **సోషల్ వర్క్**: సామాజిక, సేవా రంగాలు, సామాజిక ప్రాజెక్టులకు అందించిన సేవలు. **ప్రజావ్యవహారాలు**: న్యాయ, రాజకీయ, ప్రజాసేవలు **సైన్స్, ఇంజినీరింగ్**: స్పేస్ ఇంజినీరింగ్, న్యూక్లియర్ సైన్స్, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, శాస్త్ర సాంకేతిక అంశాల్లో పరిశోధన, అభివృద్ధి. **వ్యాపార వాణిజ్య రంగాలు** : బ్యాంకింగ్, ఆర్థిక వ్యవహారాలు, టూరిజం, వాణిజ్య నిర్వహణ, విస్తరణ. **ప్రింట్ మీడియా**: విశిష్ట సేవలు అందించిన ఎడిటర్స్, జర్నలిస్టులు. **ఎలక్ట్రానిక్ మీడియా**: విశిష్ట సేవలు అదించిన వారు. **వైద్య రంగం**: ఆయుర్వేద, హోమియో, సిద్ధ, అల్లోపతి, ప్రకృతి వైద్యం (నేచురోపతి) రంగాల్లో పరిశోధకులు. **కళలు, సాహిత్యం, విద్య**: జర్నలిజంతో సహా కళలు, సాహిత్యం, విద్యా రంగాల్లో పాఠ్య పుస్తకాల రూపకల్పన, బోధన, విద్యా విస్తరణ, సంస్కరణ తదితర రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారు. **ప్రజాసేవ**: పరిపాలన రంగంలో ప్రజలకు అత్యుత్తమ, అసాధారణ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులు. **క్రీడారంగం**: ప్రసిద్ధ కీడ్రలు, అథ్లెటిక్స్, పర్వతారోహకులు, యోగా, క్రీడల విస్తరణకు పాటుపడ్డ వారు. వీటితోపాటు ఇందులో ప్రస్తావించని సంస్కృతి, మానవ హక్కులు, వన్యప్రాణుల పరిరక్షణ తదితర రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారిని కూడా ఈ అవార్డులకు ఎంపిక చేస్తారు.

### *కమిటీ ద్వారా ఎంపిక*

పురస్కారాల కోసం వచ్చిన దరఖాస్తులను సెలక్షన్ కమిటీ పరిశీస్తుంది. ఈ కమిటీని ఏటా ముఖ్యమంత్రి నియమిస్తారు. ముఖ్య కార్యదర్శి (పొలిటికల్) అధ్యక్షతన గల ఈ కమిటీలో ముఖ్యమంత్రి సిఫార్సు చేసిన మూడు శాఖల కార్యదర్శులు సభ్యులుగానూ, సాధారణ పరిపాలన శాఖ (పొలిటికల్) మధ్య స్థాయి అధికారి కన్వీనరుగాను ఉంటారు. అవార్డుల బహూకరణకు రెండు నెలల ముందు ఈ కమిటీ సిఫార్సులు స్వీకరిస్తుంది. వచ్చిన నామినేషన్లను ఈ కమిటీ పరిశీలించి ఎవరెవరికి అవార్డులు ఇవ్వాలో జాబితా తయారుచేసి ముఖ్యమంత్రికి సిఫార్సు చేస్తుంది.

ముఖ్యమంత్రిదే తుది నిర్ణయం. ప్రతియేటా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న, గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26న ఈ పురస్కారాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా బహూకరిస్తారు. ఏడాదికి వంద అవార్డులు మించకుండా ఇస్తారు. కాగా, 2020 సంవత్సరం నుంచి ప్రతియేటా ఈ అవార్డులు ఇస్తారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

## మొగలిపురం రచ్చబండ సభలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్



సబ్బవరం : అర్హులైన వారందరికీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను అందించి తీరుతామని పెందుర్తి ఎమ్మెల్యే అధీప్ రాజ్ పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని మొగలిపురం గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో ప్రజలకు, రైతులకు, మహిళలకు, నిరుద్యోగులకు ఆదుకొనేందుకు ముందుకు రావడం జరి గిందని అన్నారు. ఇందులో భాగంగా సచివాలయాలు, వాలంటీర్లు, కార్య దర్శులు, పోస్టులను నియమించడం జరిగిందన్నారు. రైతులకు రైతు భరోసా పథకంలో అర్హులైన వారికి 13,500 అందించడం జరిగిం దన్నారు. మొగలిపురం పంచాయితీలోని 400 మంది రైతులకు



రైతుభరోసా అందించడం జరిగిందని స్పష్టం చేసారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి చూసి ఓర్వ లేక ప్రతి పక్ష పార్టీ నాయకులు ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడం సమంజసం కాదని అన్నారు. అంతకు ముందు ఆయన మొగలిపురం గ్రామంలో వీధి, వీధిలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

వాటన్నింటినీ తప్పక తీర్చి ప్రజల మన్నలను పొందుతానని రచ్చబండలో ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ కె.రమాదేవి, ఎంపిడిఓ రమేష్‌నాయుడు, జిల్లా వీఆర్వో సంఘం అధ్యక్షులు సబ్బవరపు త్రినాధ రామకాసు వివిధ శాఖల అధికార్లు, వైసిపి నాయకులు విశాఖ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము పైలా శ్రీనువాసరావు, బైలపూడి భగవాన్, ముమ్మన దేముడు, తుంపాల అప్పారావు, కొటాన కోటయ్య, కొటాన వెంకటరమణ, మండల సముద్రం, కాపుశెట్టి శేషు, కర్రి బాబు, సబ్బవరపు ముత్యాలనాయుడు, సబ్బవరపు నారాయణ మూర్తి, శరగడం రాము, అప్పలనాయుడు, బి మహలక్ష్మినాయుడు, ఎస్ నాగ భూషణ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విష్ణుకుమార్‌రాజు జన్మదిన వేడుకలు

కంచరపాలెం : భారతీయ జనతా పార్టీ ఉత్తర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పి .విష్ణుకుమార్ రాజు జన్మదిన వేడుకలు గురువారం ఉదయం ఆయన నివాసం వద్ద వివిద వార్డు నాయకులు అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పలువురు ఆయనకు గురువారం పార్టీ కార్యాలయంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలు ఆనందోత్సవాల మధ్య మిఠాయిలు పంచిపెట్టారు. నీతికి నిజాయితీకి నిబద్ధతకు మారుపేరుగా ఉన్న విష్ణుకుమార్ రాజు ఎప్పటికీ పదవిలో ఉన్నా లేక పోయిన ఎమ్మెల్యే అని బీజేపీ 40వ వార్డు మాజీ అధ్యక్షుడు కాళ్ల ఆదిబాబు పేర్కొన్నారు. ప్రజాసేవే పరమావధిగా భావించిన ఆయన ఇప్పటికే ప్రజల్లో సేవ కొరకు పరితపించే నాయకుడని ఈ సందర్భంగా అన్నారు. జన్మదిన వేడుకల్లో బాగంగా పార్టీ శ్రేణులు అభిమానులు పలు ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్య క్రమంలో 35 వ వార్డు బిజేపి వార్డు నాయకుడు ధానేష్ పలువురు పార్టీ శ్రేణులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# కొత్త పరిశ్రమలు స్థాపించి స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి

అనకాపల్లి : నియోజకవర్గ పరిధిలోని ఏపీఐఐసీ సేకరించిన భూముల్లో తక్షణమే పరిశ్రమలను ఏర్పాటు చేసి జిఓ ప్రకారం 70 శాతం ఉద్యోగాలను స్థానికులకు కల్పించాలని ప్రభుత్వాన్ని జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతా రాం డిమాండ్ చేశారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని రాజు పాలెం, కోడూరు తదితర ప్రాంతాల్లో కొన్ని వందల ఎకరాల భూమిని ఏపీఐఐసీ సేకరించి ఏళ్లు గడుస్తున్నా నేటికీ పరిశ్రమల స్థాపనకు ఒక్క అడుగు ముందుకు పడ లేదని ఈ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే తమ బతుకులు మారు తాయ ని ఆశ గా ఎదురు చూస్తున్న స్థానిక యువకులు గత్యంతరం లేక బతుకుతెరువు కోసం వేరే ప్రాంతాలకు వలస వెళు తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటు అయి ఉంటే ఈ పాటికి చెప్పడంతో ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని, పరిశ్రమల నమ్ముకొని అనేక వేల కుటుంబాలు బతికేవ ని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నోసార్లు కలెక్టర్‌లు మొదలుకొని ఏపీఐఐసీ అధికారులు రాజు పాలెం, కోడూరు ప్రాంతాల్లో పర్యటించిన నేపథ్యంలో ఆ సమ యంలో నే కాలుష్య రహిత పరిశ్రమలు వచ్చేస్తాయని ఎదురు చూస్తున్న సమయంలో కొత్త ప్రభుత్వం వచ్చిందని ఈ ప్రభుత్వం ఇప్పటి వరకూ పరిశ్రమల ఏర్పాటు పై స్పందించకపోవడం తో యువకులు, కాస్త ఆందోళనలో ఉన్నారని తెలిపారు.

స్థానిక ఎమ్ పి డాక్టర్ కె.వి.సత్యవతి, ఎమ్మెల్యే అమర్నాథ్‌లు సమస్యను ఏపీఐఐసీ చైర్మన్ రోజా దృష్టికి తీసుకువెళ్లి పరిశ్రమ ఏర్పాటుకు తగిన ప్రయత్నం చేయాలని లేనిపక్షంలో స్థానిక లతో కలిసి అనకాపల్లి సేన ఆధ్వర్యంలో దీక్షలు చేపడుతామని హెచ్చరించారు.

# ఏజెన్సీ ప్రాంతంలో మాతశిశు మరణాల నివారణకు పటిష్ట చర్యలు

## రాష్ట్ర స్థాయి ఆరోగ్య సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి



అనంతగిరి : నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశం ఆనంతగిరి ఏపీ టూరిజం ఆవరణంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రభుత్వప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో ఏజెన్సీ ప్రాంతం తొమ్మిది జిల్లాలనుండి,7 ఐటిడిఏల ,ప్రాజెక్టు అధికారులు, జిల్లా ఆరోగ్యశాఖాధికారులు పాల్గొన్నారు .ఇటీవలలో జరిగిన గిరిజన ప్రాంతాలలో జరుగుతున్న మాతా శిశు మరణాలపై తీసుకోవాల్సిన చర్యలు అలాగే క్షయ వ్యాధి మరియు గిరిజన ప్రాంతంలో పట్టిపీడిస్తున్న ఇతర వ్యాధుల పై సమీక్ష సమావేశంలో చర్చించారు. అలాగే ఆరోగ్య నికి సంబంధించిన ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు అందుతున్న పరిస్థితులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు.అలాగే తొమ్మిది జిల్లాల నుండి హాజరైన ప్రాజెక్టు అధికారులు,జిల్లావైద్యాధికారులకు ఆయాజిల్లాల గిరిజనులకు ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం తీసుకుంటున్నచర్యలు, సత్ఫలితాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే నూరుశాతం గర్భిణులనమోదు ఉండాలని హై రిస్కుగా గుర్తించివారిని బలవంతంగా అయిన ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చూడాలని మాతాశిశు మరణాల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని శిశు సంక్షేమ శాఖ ద్వారా అందించే పౌష్టికాహారం సక్రమంగా అందేటట్లుచూడాలని ఆదేశాలు ఇచ్చారు. గిరిజన ప్రాంతాల ఆరోగ్య సమస్యలను సత్వరమే పరిష్కరించాలని శాసన సభ్యులు చెట్టి పాల్గుణ ,పాడేరు నియోజకవర్గ శాసనసభ్యులు భాగ్యలక్ష్మి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిని కలిసి మెమోరాండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యు రాలు డా. అనూష,సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

మధు నివాసానికి వెళ్లి పరామర్శించిన సీఎం జగన్



సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధును పరామర్శించిన సీఎం జగన్ కొద్దిరోజుల క్రితం మోకాళ్లకు శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న మధు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్

# రైట్ టూ ఎడ్యుకేషన్ యాక్టు పూర్తిస్థాయిలో అమలుచేయాలి



విశాఖ జిల్లాలో రైట్ టూ ఎడ్యుకేషన్ యాక్టు పూర్తిస్థాయిలో అమలుచేయాలని విశాఖ జనసేన నాయకులు డా.బొడ్డేపల్లి రఘు అన్నారు. 104 ఏరియాలోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల్లో రైట్ టూ ఎడ్యుకేషన్ యాక్టు అమలుకావడం లేదన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్య వ్యాపారంగా మారి ప్రజలపై తీవ్ర భారం పడుతుందన్నారు. కనీసం ఒక్క పాఠశాలలోనూ క్రీడా మైదానం లేదని పేర్కొన్నారు.

# ఫ్లోరైడ్ గ్రామాల్లో ప్రత్యేక రక్షిత పథకాలు

## ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ కె.పద్మజ

కోటవురట్ల: మండలంలోని ఫ్లోరైడ్ గ్రామాల్లో రక్షిత తాగునీటి సరఫరా కోసం చర్యలు తీసుకుంటున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ కె.పద్మజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్య ఉందని, ఈ మేరకు గతంలో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఆయా గ్రామాల్లో ప్రత్యేక మంచినీటి పథకాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

శుద్ధి చేసన నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఇందుకు నిధులు మంజూరయ్యాయని, పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సుంకపూర్‌కు రూ.52లక్షలు, పి.తంగేడుకు రూ.1.90 కోట్లు, విశ్వనాధపురానికి రూ.20లక్షలు మంజూరైనట్టు తెలిపారు. మండలంలో శుద్ధజలం సరఫరా కోసం తహశీల్దార్ కార్యాలయం పక్కన వైయస్సార్ సుజల పథకానికి రూ.2.80 కోట్లు మంజూరుకు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామన్నారు.

# నాటకరంగ జీవనది రావూజీ జయంతి వేడుకలు



విశాఖపట్నం: ప్రముఖ రంగస్థల నటులు, రచయిత, దర్శకులు, ప్రయోక్త విశాఖ నాటకరంగ దిశానిర్దేశకులు, రంగస్థల కోవిదులు రావూజీ (కోట అప్పారావు) గారి 81వ జయంతి వేడుకలు ద్వారకానగర్ లో గల ఆర్టిస్ట్ అడ్డా కార్యాలయంలో రంగసాయి నాటక సంఘం నిర్వహణలో గురువారం సాయంత్రం జరిగాయి. రంగసాయి నాటకసంఘం వ్యవస్థాపకులు బాదం గీర్వాయి మాట్లాడుతూ రావూజీ గారు పాటించిన సమయపాలన, నాటక నియమాలు నన్ను ప్రభావితుడ్ని చేసి, నాటక ప్రదర్శనలు నేను ఏర్పాటు చేయుటకు తనకు దోహదం చేసాయన్నారు.

అల్యా నటులు, నిర్వాహకులు, వర్రె నాంచారయ్య మాట్లాడుతూ నటులకు ప్రత్యేకమైన హోదాను కల్పించిన వ్యక్తి రావూజీగారు అని అన్నారు. బొడ్డేటి జగత్ రావు మాట్లాడుతూ తనకు ఎంత కష్టనష్టాలు వచ్చిన నాటకాన్ని ప్రదర్శించటం ఆపలేదని ఆయన రంగస్థలానికి చేసిన సేవలు ఎనలేనివని ఆయన ప్రసంగంలో తెలియజేసారు.

ప్రముఖ రంగస్థల నటీమణులు శ్రీమతి శివజ్యోతి, శ్రీమతి సంధ్యా ప్రియదర్శిని పాల్గొని రావూజీ గారితో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తెలుగు కళాసమితి వ్యవస్థాపకులు వై.ఎస్.కె.ఎన్.స్వామి మాట్లాడుతూ రావూజీగారు ఏర్పాటు చేసిన నియమ నిబంధనలు ఎన్నో కళాపరిషత్తుల వారికి మార్గదర్శకమాయ్యయమని, విశాఖజిల్లాలో ఎంతోమంది పరిషత్తులు, నాటకోత్సవాలు నిర్వహిస్తున్నారంటే ఆయన కృషి ఫలితమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ అడ్డా వినోద్ కూడా పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉదళ్ళిగ నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ



విశాఖపట్నం: స్థానిక గోపాలపట్నం, ఆదిత్య డిగ్రీ కళాశాల లో డిగ్రీ విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్ మెంట్ పై శిక్షణా కార్యక్రమం జరిగింది. దీనికి సాఫ్ట్ సిల్స్ మాస్టర్ ట్రైనర్ శ్రీ లియో విద్యార్థులకు ఇంటర్యూలను ఎలా ఎదుర్కోవాలన్న పలు అంశాలపై శిక్షణ మరియు పరిశ్రమలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ శిక్షణలో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇలాంటి శిక్షణల వల్ల విద్యార్థులలో ఏకాగ్రత, మానసిక సైర్యం నెలకొని, లక్ష్యాలపట్ల ఏకాగ్రత చూపుతాయని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. మురళీ



మోహనరావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి. వి.వి . ఫణి కుమార్, అధ్యాపకులు జి. మాధురి, ఎస్. జయలక్ష్మి , ఎమ్. ధనుంజయ రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పలు దొంగతనాల్లో నిందితుడు అరెస్టు

## ఒక లక్ష ముప్పై విలువ సోత్తు రికవరీ



అమలాపురం: పలు దొంగతనాలకు పాల్పడుతున్న అమలాపురం రూరల్ మండలం చింతాడగరువుకు చెందిన మండేల నాగ భాస్కరరావు(బాబి)ను గురువారం అంబాజీపేట మండలం మాచావరంలో అరెస్టు చేసినట్లు అమలాపురం డి.ఎస్.పి షేఖ్ మాసుం బాషా ఖాన్ విలేఖర్లుకు తెలిపారు.

మాచవరం గ్యాస్ కంపినీ సమీపంలో అనుమానాంగా తిరుగుతున్న భాస్కరరావును రూరల్ సి.ఐ ఆర్.భీమరాజు ఆద్వర్యంలో గురువారం అదుపులోనికి తీసుకోని విచారించగా తెలిసిన వివరాలు ఇలాఉన్నాట్లు డిఎస్‌పి తెలిపారు.ముద్దాయి చిన్నతనం నుండి చెడె అలవాట్లకు లోనయ్య దొంగతనాలనే వృత్తిగా ఎంచుకొని ఇంటి దొంగతనాలు,గుడిదొంగతనాలు,మోటారు సైకిల్స్ తోపాటు స్నేచింగ్, కిడ్నాప్‌కు చేస్తూ ఆంధ్ర,తెలంగాణా రాష్ట్రలలొ పలు దొంగతనాలు చేసినట్లు తెలిపారు. ఇతనినుండి 42గ్రాముల బంగార వస్తువులు, సెల్‌పోన్ స్వాదీనం రికవరీ చేసుకున్నల్లు తెలిపారు.ఇతనిపై పలు పోలీస్ సేషన్లులో కేసులు పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. ఈనేరస్తుడిని అరెస్టుచేయటంలో సి.ఐ బీమరాజు సహకరించిన అంబాజీపేట ఎస్.ఐ సాగర్జున ఏఎస్.ఐ అయితాబత్తుల బాలకృష్ణ,లంకాడి శ్రీనులను డి.ఎస్.పి అభినందించారు.

# 9న రైతుభరోసాపై స్పందన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## పరవాడ వ్యవసాయ అధికారిణి చంద్రావతి


పరవాడ: ముఖ్యమంత్రీ జగన్ మెహన్ రెడ్డి అదేశాలు మేరకు వ్యవసాయ శాఖ స్పెషల్ కమీషనర్ అదేశాలు మేరకు 9వ తేదీన అనగా శనివారము తహశీల్దార్ కార్యలయంనందు వైయస్ అర్ రైతుభరోసాపై స్పెషల్ స్పందన కార్యక్రమం నిర్వహించబడుతుందనీ పరవాడ వ్యవసాయ అదికారణి వెన్నెల చంద్రావతి గురువారము ఒక ప్రకటనలో తెలిపారు. వెన్ ల్యాండ్‌కు అధార్ లింక్ ,ప్రజాసాధికార సర్వే, బ్యాంక్ ఖాతాకు అధార్ లింక్ మరియు బ్యాంక్ సమస్యలు పరిష్కరించబడతాయినీ అమె తెలిపారు.

రైతులు అధార్ ,పట్టాదారుపాస్ పుస్తకం,బ్యాంక్ ఖాతామరియు రేషన్ కార్డుకు సంబందించిన సమస్యలుపై దరఖాస్తుఫారమ్ తీసుకోనీ తహశీల్దార్ కార్యలయానికి రావాలనీ రైతులును వ్యవసాయ అదికారణి చంద్రావతి కోరారు.ఈఅవకాశాన్ని మండలములో గల రైతులు అందరూ సద్వినియోగము పరిచి కోవాలనీ ఈసందర్భంగా అమె కోరారు.



గురువారం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు షీలా నగర్‌లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నసమారాధనని స్వామి వారికి నైవేద్యం సమర్పించి ప్రారంభించారు.

# అయ్యప్ప స్వామికి అంబలం పూజలు



దేవరాపల్లి : మహా పరమేశ్వరుడైన పరమశివుని కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవరాపల్లి లో ఆటో యూనియన్ సభ్యుడు ద్వివి శంకర్ స్వామి మండలం నలుమూలల నుంచి అయ్యప్ప స్వామి భక్తులతో బుధవారం రాత్రి అయ్యప్ప స్వామికి భారీగా అరటి జోల తో అంబలాన్ని కట్టి అంబలం పూజలు నిర్వహించారు. ఈ అయ్యప్ప స్వామి పూజలు దేవరాపల్లి రామాలయం ప్రధాన అర్చకుడు లక్ష్మీపతి శర్మ ఆధ్వర్యంలో ఈ అయ్యప్ప స్వామికి భక్తిశ్రద్ధలతో స్వామీజీల అంతా కలిసి భజనలు చేసి, పాటలు పాడి, అయ్యప్ప స్వామి పూజ లను ఘనంగా నిర్వహించారు. దీంతో ఆ స్వామీజీలు చేసిన శరణు ఘోషతో ఆ వీధి వాసులంతా ఆధ్యాత్మిక చింతనతో అయ్యప్ప స్వామి వారికి భజనలు చేశారు.

# అగ్రిగోల్డ్ బాధితుల వలే సిమ్స్ బాధితులకు కూడా నష్టపరిహారం చెల్లించాలి

## జనసేన నాయకులు రాజాన వీర సూర్యచంద్ర



నర్సీపట్నం: అగ్రిగోల్డ్ బాధితుల మాదిరిగానే సిమ్స్ బాధితులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని జనసేన నియోజకవర్గ నాయకులు రాజాన వీర సూర్యచంద్ర డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలో ఉన్నటువంటి సిమ్స్‌లో పెట్టుబడులు పెట్టినటువంటి బాధితులు తమ వద్దకు వచ్చి బాధలు వెల్లబుచ్చుతున్నారన్నారు. ఇటీవలే ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు 10వేల చొప్పున తమ తమ ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఆ కంపెనీ వలే సిమ్స్ బాధితులు కూడా సుమారుగా నర్సీపట్నం నియోజకవర్గంలో 6వేల వరకు ఉంటారన్నారు. సిమ్స్ కంపెనీలో దాదాపు 500 కోట్లు వరకు పెట్టుబడి పెట్టారన్నారు. అగ్రిగోల్డ్ బాధితులవలే తమకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ తమ వివరాలు సేకరించి తమకు రావలసిన పెట్టుబడి డబ్బులు సిమ్స్ యాజమాన్యం ఆస్తులు స్వాదీనం చేసుకొని తమకు 15 రోజుల్లో ఏదో ఒక సమాధానం చెప్పాలని లేనిపక్షంలో బాధితులతో కలిసి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇటీవలే అగ్రిగోల్డ్ బాధితులకు ఎలా న్యాయంచేసారో అదే విధంగా సిమ్స్ బాధితులకు కూడా ప్రభుత్వం అండగా నిలబడాలని జనసేన తరపున డిమాండ్ చేశారు. సిమ్స్ పెట్టుబడులు పెట్టిన వారు ఎంతో కష్టపడి చిన్న చిన్న ఉద్యోగాలు, చిరు వ్యాపారాలు, కూలీ పనులు చేసే కూడబెట్టిన డబ్బులు సిమ్స్ కంపెనీలో పెట్టుబడులు పెట్టారన్నారు. వారిని ఆదుకోవాలన్నారు. వారిని తక్షణమే ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఊడి చక్రవర్తి, గుడివాడ కృష్ణ, పి.పోతురాజు, మారిశెట్టి రాజా, కొప్పాక కళ్యాణ్, ద్వారపూడి జగదీష్, గూడెపు తాతబాబు, బైన మురళీ, మోపాడ చిరంజీవి, పరవాడ లోవరాజు, కలిమి శ్రీను, బంటు ప్రసాద్‌లు తదితరులు పాల్గొన్నారు.

# 1 నుంచి 8 తరగతులకు ఇంగ్లీషు మీడియం అమలు పునరాలోచించాలి

## చోడవరం ఏపిటిఎఫ్ నాయకులు




చోడవరం: వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 1 నుంచి 8వ తరగతి వరకు ఇంగ్లీషుమీడియం అమలు చేయాలంటూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పునరాలోచించాలని చోడవరం ఏ.పి.టి.ఎఫ్ నాయకులు గురువారం నిరసన తెలిపారు. స్థానిక విద్యావనరుల కేంద్రం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జీవో నెంబరు 81 వలన మాతృభాషకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశముందని, పిల్లలకు అర్ధం అయ్యే భాషలో చెప్పకపోవడం వలన విజ్ఞానం పొందే హక్కు కోల్పోయే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం దీనిపై తక్షణం పునరాలోచించాలని కోరుతూ స్థానిక ఎం.ఈవో పి.అచ్చుతరావుకు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గొల్లు శ్రీనివాసరావు, ఎం. మహాలక్ష్మినాయుడు, ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రాయితీపై టార్పాలిన్లు

నాతవరం: రైతులకు రాయితీపై తక్కువ ధరకు టార్పాలిన్లు పంపిణీ చేస్తున్నట్లు వెలుగు ఏపిఎం పట్నాల మంగ తెలిపారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 135 జీడి ఉత్పత్తిదారులు, రైతు మిత్ర సంఘాల పరిధిలో సుమారు 1690 మంది రైతులు ఉన్నారన్నారు. వీరికి టార్పాలిన్లు అవసరమన్నారు. ఈ విషయాన్ని డిఆర్‌డిఎ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకెళ్లడంతో రైతుల అభీష్టం మేరకు స్వయంగా టార్పాలిన్ల కంపెనీతో మాట్లాడారన్నారు. తక్కువ ధరకు మొదటి విడత కింద 200 టార్పాలిన్లు తీసుకువచ్చామన్నారు. రైతు సంఘాల సభ్యులకు ముందుగా ఇస్తామన్నారు. తర్వాత మిగతా రైతులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు.

# గోవాడ వేంకటేశ్వర ఆలయంలో భక్తి, శ్రద్దలతో ద్వాదశ సుందరకాండ పారాయణ



చోడవరం: మండలంలోని గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో గల వెంకటేశ్వరస్వామి ఆలయంలో ద్వాదశ సుందరకాండ పారాయణ కార్యక్రమం గురువారం భక్తి, శ్రద్దలతో ప్రారంభమైంది.

ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి తిరువెంగళాఛార్యులు ఆధ్వర్యంలో పండితులు సుందరకాండ పారాయణ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సోదరుడు రమణ మూర్తి, గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వర్కర్ను(గుర్తింపు)యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, కనిశెట్టి నాగరాజు, కుంచం శ్రీరామచంద్రమూర్తి, సకలా సూరిబాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కాగా నేడు(శుక్రవారం)సాయంత్రం 5 గంటల నుంచి లక్ష తులసి పూజ నిర్వహించనున్నట్లు జి.టి ఆఛార్యులు తెలిపారు.

# కోతకు గురవుతున్న రోడ్లతో వాహనదారుల ఇక్కట్లు

గొలుగొండ: మండలంలో ఆరిల్లోవ అటవీ ప్రాంతంలో రోడ్డు కోతకు గురికావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎర్రవరం గ్రామం నుంచి మూడు కిలో మీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోవడంతో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు రోడ్డు మధ్యలో గోతులు ఏర్పడి వాహనదారులు, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్డు పూర్తిగా కోతకు గురై ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఆర్అండ్‌బి అధికారులు కోతకు గురైన రోడ్డు ఇరువైపులా పూడ్చి ప్రజలకు ప్రమాదాల బారి నుండి కాపాడాలని వాహనదారులు కోరుతున్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు భరోసా

- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్
- నష్టపరిహారం అందజేసిన మంత్రులు




కాకినాడ : రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులను ఆర్థికంగా ఆదుకోవాలనే ధృక్పదంతో భరోసా ఇచ్చి పేద వారికి బాసటగా నిలిచిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ తెలిపారు. గురువారంనాడు కాకినాడ కలక్టరేట్ స్పందన సమావేశపు హాలులో ఏర్పాటు చేసిన అగ్రిగోల్డ్ బాధితుల పరిహార పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు 10 వేల రూపాయల లోపు డిపాజిట్ చేసిన వారికి రాష్ట్రం మొత్తం మీద 263.99 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిందన్నారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 19,535 మందికి 10 వేల రూపాయలు చొప్పున డిపాజిట్ చేసిన వారికి 11 కోట్ల 46 లక్షల, 87 వేల 619 రూపాయలు బాధితులకు చెల్లించడం జరుగుతుందని, ఈ సొమ్మును జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం వారు డిపాజిట్ దారులకు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వాలు, చట్టాలు ఉన్నప్పటికీ ప్రజలను ఆదుకోవడానికి స్పందించే ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి అని ఆయన చెప్పారు. అగ్రిగోల్డ్ డిపాజిట్ దారులకు ప్రభుత్వం న్యాయ వ్యవస్థకు బాధ్యత అప్పజెప్పిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా సి.యం. జోక్యం చేసుకుని, డిపాజిట్ దారులకు సొమ్ము చెల్లించడం జరిగిందన్నారు. 80 శాతం మంది 10 వేల రూపాయల వరకు డిపాజిట్ చేసిన వారికి మొదటి విడతగా చెల్లిస్తున్నారని, ప్రభుత్వం ఆర్థికపరంగా ఇబ్బందిలో ఉన్నప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులు 5 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న వారికి 10 వేల రూపాయల లోపు ఉన్న వారికి మొదటి విడతగా చెల్లించడం జరుగుతుందన్నారు. 20 వేల వరకు డిపాజిట్ చేసిన వారికి 2020 జనవరి నెలలో అందజేయడం జరుగుతుంద న్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారన్నారు. రైతు భరోసా, వాహన మిత్ర కార్యక్ర మాలను అమలు చేసారన్నారు. చేనేత దారులకు మగ్గానికి 24 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం అమలు చేయనున్నారన్నారు. 20 వేల రూపాయలు డిపాజిట్ చేసిన వారు వారి పేర్లను జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, రాజమహేంద్రవరం వారి వద్ద నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ, సహకార శాఖామాత్యులు కురసాల కన్నబాబు మాట్లాడుతూ ప్రజలకు ఒక మాట ఇస్తే దానిని ఏ విధంగా నిలబెట్టుకోవాలో సియం చూపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ డిపాజిట్‌లకు సంబంధించి మొదటి విడతలో 10 వేలు చెల్లించిన వారికి డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ ఆన్ లైన్ ద్వారా డిపాజిట్ దార్ల ఖాతాలకు జమ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ యం.పి. వంగా గీత, ఎం.ఎల్.సీలు చిక్కాల రామచంద్రరావు, సోము వీర్రాజు , శాసన సభ్యులు పర్వత పూర్ణచంద్రప్రసాద్, పెండెం దొరబాబు, నాగులాపల్లి ధనలక్ష్మి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జడ్జ్ కెవిఎల్ హిమబిందు, జాయింట్ కలక్టర్ జి.లక్ష్మిశ, అగ్రిగోల్డ్ బాధితుల తరుపున ప్రతినిధులు బొంతు శ్రీహరి, భాగ్యరాజ్, నాగు, కర్రి పాపా రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సుదూర ప్రాంతాలనుండి వచ్చే స్వాములకు

# నిత్యాన్నదానం అభినందనీయం

- యువతలో భక్తి భావం పెరగాలి
- ఆలయాలలో స్వామివారు ప్రత్యేక పూజలు
- హిందూ ధర్మ ప్రచారంలో బొగ్గు శ్రీను సేవలు బేష్
- శ్రీశ్రీశ్రీ స్వరూపానంద్రేంద్ర సరస్వతి మహాస్వామి



విశాఖ సిటీ : సుదూర ప్రాంతాల నుంచి వచ్చే అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదానాన్ని ప్రసాదంగా అందించడంతో పాటు స్థానికులకు కూడా నిత్యాన్నదానాన్ని అందించడం ఎంతో సంతోషకర విషయమని శ్రీచరణులు పేర్కొన్నారు. జీవిఎంసీ 37వ వార్డు దరి ఊర్వశి కూడలి జై భారత్ నగర్ వద్ద బొగ్గు శ్రీను మిత్ర మండలి ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు ఏర్పాటు చేసిన నిత్యాన్నదానం కార్యక్రమాన్ని శ్రీశ్రీశ్రీ స్వరూపానంద్రేంద్ర సరస్వతి మహా స్వామి వారు గురువారం ఉదయం ప్రారంబించారు. ఈమేరకు మండల దీక్ష చేస్తున్న అయ్యప్పభక్తులకు అన్నదానం చేసారు. ఈ సందర్బంగా శ్రీ శ్రీ శ్రీ స్వరూపానంద్రేంద్ర సరస్వతి మహా స్వామివారు మాట్లడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం, బలిని సుబ్రహ్మణ్యం స్వామి, శబరిమలై అయప్ప స్వామి దేవస్థానాలు ఉత్తరాద్రి, దక్షిణాధ్రికి ప్రసిద్ధమైన మహిమ గల పుణ్యక్షేత్రాలని అన్నారు. కలియుగ దైవాలుగా విరాజిల్లుతున్న క్షేత్రాల్లో ఒకటైన శబరిమలై అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక స్థానముందని ఎంతో కఠోరమైన దీక్షలు ఉపవాసాలు కఠినమైన నియమాలు పాటిస్తేనే స్వామి వారి దివ్య దర్శనం సాధ్యమన్నారు. విశాఖలో సుదూర ప్రాంతాల నుండి మండల దీక్షకు వచ్చే అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదం అందించడం అభినందనీయమని బొగ్గు శ్రీను మిత్ర మండలి సభ్యులకు ఈసందర్బంగా స్వామి వారు అబినందించారు. అనంతరం శ్రీ ఉమా రామ లింగేశ్వరా ఆలయంలో స్వామి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయం పురోభివృద్ధి కొరకు శారదా పీఠం చేయూత నందిస్తా మని, నా శిష్యుడు బొగ్గు శ్రీను దేవాలయ అభివృద్ధిలో భాగస్వాము లవుతారని తెలియజేసారు. కార్యక్రమంలో భాగంగా మహా స్వామివారిని బొగ్గు శ్రీను గజమాల, శాలువాతో ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో జాతీయ జర్నలిస్టల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు , 41వ వార్డ్ టీడీపీ యూత్ నాయకుడు కార్తీక్ (కుట్ట ), వైకాపా నాయకులు బొడ్డేటి అనురాధ, బొడ్డేటి నాగు, నంబాల రాజేష్, శైలేష్, అమర్ స్కూల్స్ అధినేత అమర్, జై భారత్ నగర్ గ్రామ ఉపాధ్యక్షులు శివ అప్పారావు, శ్రీరామ వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు పిల్లి రాజు, పుక్కళ్ల ప్రసాద్, డివిజన్ ఏసీపీ స్వరూపరాణి, కంచరపాలెం సి .ఐ కృష్ణరావు, ఎస్.ఐ లు అప్పల నాయుడు, లోకేష్, కంచరపాలెం ట్రాఫిక్ ఎస్ .ఐ శ్రీనివాస్, మరియు బొగ్గు శ్రీను మిత్రమండలి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు .




అయ్యప్ప స్వామి పీఠం వద్ద శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామిని గజమాలతో స్వాగతిస్తున్న బొగ్గు శ్రీను మిత్రమండలి

## బార్ల సంఖ్యను తగ్గించాలి - సీఎం జగన్ ఆదేశం



అమరావతి: మద్య నియంత్రణలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. బార్ల సంఖ్యను తగ్గించాలని సీఎం ఆదేశించారు. జనవరి 1 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వానికి వస్తున్న ఆదాయాలపై గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ సమీక్షించారు. శాఖల వారీగా ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం, ప్రస్తుత పరిస్థితులను ముఖ్య మంత్రికి అధికారులు వివరించారు. ప్రజలకు ఇబ్బందిలేని ప్రాంతాల్లో మాత్రమే బార్లు ఉండాలని సీఎం చెప్పారు.

# గీతం స్నాతకోత్సవంలో స్వదేశీ వస్త్రధారణ

## బ్రిటీష్ కాలం నాటి సంప్రదాయాలకు స్వస్తి






సాగర్‌నగర్ : నెల 9వ తేదీన జరగనున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 10వ స్నాతకోత్సవం సరికొత్త మార్పుకు వేదిక కానున్నది. స్నాతకోత్సవంలో పట్టభద్రులు ధరించే నల్లటి గౌనులకు, టోపీలకు (హుడ్)లకు ఇకపై స్వస్తి పలకాలని గీతం విశ్వవిద్యాలయం నిర్ణయించింది. తరతరాలనుంచి విశ్వవిద్యాలయాల స్నాతకోత్సవంలో ఈ నల్లటి వస్త్రధారణ సంప్రదాయంగా కొనసాగుతూ వస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు అన్ని దేశాలలోను ఇదే తంతుగా అనుసరిస్తున్నారు. అయితే బ్రిటీష్ కాలం నాటి ఈ తరహ పద్ధతులను వదిలిపెట్టి విశ్వవిద్యాలయాలు నిర్వహించే స్నాతకోత్సవం సహ ఇతర కార్యక్రమాలలో స్వదేశీ వస్త్రధారణకు ప్రాధాన్యత ఇవ్వాలని విశ్వవిద్యాలయ నిధుల సంఘం (యుజిసి) దేశంలోని ఉన్నత విద్యా సంస్థలకు సూచించింది. దేశంలో తయారయ్యే చేనేత, ఖాదీ, కాటన్ వస్త్రాలను విశ్వవిద్యాలయాలు స్నాతకోత్సవంలో పట్ట భద్రులు ధరించే విధంగా చూడాలని ఈ ఏడాది జూన్ 7వ తేదీన యుజిసి కార్యదర్శి ప్రొఫెసర్ రజనీష్ జైన్ విశ్వవిద్యాలయాలకు లేఖ రాశారు.దీనితో ఈ నెల 9వ తేదీన నిర్వహించే గీతం 10వ స్నాతకోత్సవంలో స్వదేశీ వస్త్రధారణకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించినట్లు గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ తెలిపారు.

కొత్తగా తీసుకున్న నిర్ణయంతో శతాబ్దాల నాటి స్నాతకోత్సవ వస్త్రధారణకు వీడ్కోలు పలకనున్నారు. ఈ మేరకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఈ నెల 9వ తేదీన జరిగే స్నాతకోత్సవానికి విద్యార్థులు తెల్లటి కుర్తా, పైజమా తో మాత్రమే హాజరు కావాలని విశ్వవిద్యాలయం అధికారులు సూచించారు. స్నాతకోత్సవంలో విద్యార్థులకు 2000 లకు పైగా ఖాధీతో రూపొందిన కండువాలను అందజేయనున్నారు. వీటితో పాటు మహాత్మా గాంధీ అటోబయోగ్రఫీ గ్రంధాన్ని స్నాతకోత్సవ డిగ్రీలతో పాటు అందజేయనున్నట్లు వైస్ చాన్స్లర్ తెలిపారు. ఈ విధంగా స్నాతకోత్సవంలో స్వదేశీ వస్త్రధారణను ప్రారంభిస్తున్న ఘనత తొలిసారిగా గీతం తో ప్రారంభం కానుండటం విశేషం.

### కనుమరుగు కానున్న 12వ శతాబ్దినాటి సంప్రదాయం:

స్నాతకోత్సవంలో నల్లటి వస్త్రధారణ, టోపీలను ధరించే 12వ శతాబ్దినాటి సంప్రదాయం ఇకపై కనుమరుగుకానున్నది. ప్రపంచ ప్రఖ్యాత కేంబ్రిడ్జి, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాలు నాటి నుంచి ఈ సంప్రదాయాన్ని అనుసరిస్తూ వస్తున్నాయి. చల్లటి వాతావరణం తో కూడిన ఆయాదేశాలలో వెచ్చదనం కోసం నిలువునా ధరించే విధంగా నల్లటి స్నాతకోత్సవ వేషధారణను అయా విశ్వవిద్యాలయాలు డ్రెస్‌కోడ్‌గా ఎంచుకున్నాయి.

బ్రిటీష్ పాలనలో దేశంలోని విశ్వవిద్యాలయాలు దాన్ని అనుసరిస్తూ వస్తున్నాయి. 2015 సంవత్సరంలో అప్పటి రాష్ట్రపతి స్వర్గీయ ఎపిజే అబ్దుల్ కలామ్ దేశంలోని విశ్వవిద్యాలయాలు బ్రిటీష్ కాలం నాటి స్నాతకోత్సవ పద్ధతలను వదలి స్వదేశీ వస్త్రధారణను అనుసరించాలని పిలుపనిచ్చారు.తదనంతరం పలు సూచనలు, చర్చల అనంతరం యుజిసి సహితం స్వదేశీ వస్త్రధారణతో స్నాతకోత్సవాలలో విద్యార్థులకు స్ఫూర్తి కలిగించాలన్న నిర్ణయానికి వచ్చింది. దీనితో యుజిసి ఆదేశాలతో ఇక పై దేశ వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలు స్వదేశీ వస్త్రధారణను అనుసరించాల్సి ఉంటుంది.

తద్వారా దేశంలోని చేనేత, ఖాధీ వస్త్రాలను కొనుగోలు చేయడం, చేనేతను ప్రోత్సహించడం సాద్యపడుతుందని యుజిసి తన లేఖలో పేర్కొంది.

## సాంప్రదాయం ఉట్టిపడేలా భీమిలి ఉత్సవాలు

### పర్యాటక శాఖ మంత్రి ఎం. శ్రీనివాసరావు



భీమునిపట్నం : భీమిలి ప్రాంతం చరిత్ర సంస్కృతి సాంప్రదాయం అందరికీ తెలిసేలా భీమిలి ఉత్సవాలను నిర్వహించాలని పర్యాటక సంస్కృతి క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. గురువారం దీనిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనాదిగా ఈ ప్రాంతంలో క్రీడలు, ఆటలు, వంటకాలు, ముగ్గులు మొదలైన అలంకారాలు, స్థానిక కళారూపాలతో కూడిన కార్యక్రమాలను రూపొందించామని వాటన్నింటినీ కనులవిందుగా నిర్వహించాలన్నారు. ప్రజలందరి భాగస్వామ్యంతో 9 10 తేదీల్లో నిర్వహించే భీమిలి ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్త ప్రశంసలు పొందాలన్నారు. రానున్న కాలంలో ఉత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా యాత్రికులు పర్యటించే విధంగా నిర్వహించాలన్నారు.9 వ తారీకు ఉదయం ఎడ్లబండ్ల పోటీలు ఇందులో సుమారు 25 బళ్ళు పాల్గొంటారన్నారు. పద్మనాభం మండలం లో గుర్రపు పందాలు జరిగాయని వెల్లడించారు. కబాడీ కోకో, వంటలు ము గ్గులు మొదలైన పోటీలన్నీ మండల స్థాయి లో తరువాత నియోజ కవర్గస్థాయిలో నిర్వహిం చి బహుమతులు అంద జేస్తామన్నారు. శనివారం మధ్యాహ్నం 2:30 నుండి 4:30 వరకు కార్నివాల్ ఉంటుందని 4:30 నుండి 5:30 వరకు ఉత్సవాలు ప్రారంభోత్సవ కార్యక్రమం తరువాత తగరపువలస లో సమావేశం ఉంటాయని చెప్పారు. భీమిలి బీచ్, తగరపువలస లో ఏర్పాటుచేసిన వేదికలపై సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శన ఉంటుందని వెల్లడించారు. ఆదివారం సాయంత్రం పడవల పోటీలు ఉంటాయని తెలిపారు. చిన్న టు కూడా రాకుండా ప్రణాళికాబద్ధంగా ఉత్సవాలను విజయవంతం చేయాలని, నాయకులు అధికారులు యువత ప్రజలు అందరి సహకారంతో అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుగుతాయని చెప్పారు.

అనంతరం మంత్రి ఉత్సవ ఏర్పాట్లను స్టేజి నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి విశ్వేశ్వరరావు ఆర్డీవో పెంచల కిషోర్ మున్సిపల్ జోనల్ కమిషనర్, టి ఐ ఓ పూర్ణిమా దేవి తాసిల్దారు ఈశ్వరరావు, మూడు మండలాల ఎంపీడీవోలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల భాషపై ఉపాధ్యాయులకు శిక్షణ




కడప: రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం ముందుకు వెళ్తుందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. 2020-21 విద్యా సంవత్సరంలో అన్ని ప్రభుత్వ మండల, గ్రామ పాఠశాలల్లో 8వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం ప్రవేశపెడుతున్నామని వెల్లడించారు. గురువారం మంత్రి కడప జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. జనవరి నుంచి మే నెల వరకు వివిధ దశల్లో ఉపాధ్యాయులకు ఆంగ్ల భాషపై ట్రైనింగ్ ఇస్తున్నామని తెలిపారు.

## మద్యనిషేధంపై హేళనగా మాట్లాడొద్దు

గుంటూరు : మద్యపాన నిషేధానికి తూట్లు పొడిచే విధంగా ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు మాట్లాడుతున్నారంటూ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ మండిపడ్డారు. మద్యనిషేధంపై హేళనగా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. రాష్ట్రంలో బెల్టు షాపులు ఎత్తివేయడం వల్ల నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు.

అయినప్పటికీ చంద్రబాబు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని... మహిళలు ప్రశాంతంగా ఉంటే ఆయనకు ఇష్టం లేనట్లుగా కనిపిస్తుందని విమర్శించారు.

## సుమతి ఏజెన్సీ సర్వీసెస్‌పై గవర్నర్ ఆగ్రహం



విజయవాడ: రాజ్‌భవన్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో అవకతవకలపై గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్‌భవన్ లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామంటూ సుమతి ఏజెన్సీ సర్వీసెస్ లక్షల్లో డబ్బులు డిమాండ్ చేశారు. 20 మంది దగ్గర డబ్బులు వసూలు చేసిన సుమతి ఏజెన్సీ సంస్థ మేనేజర్ మునిశంకర్‌పై బాధితులు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. గవర్నర్ ఈ ఉద్యోగాల అవకతవకలపై కార్యదర్శితో కమిటీ వేశారు. ఉద్యోగాల పేరిట వసూళ్లు నిజమేనని కమిటి నివేదిక ఇవ్వడంతో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని విజయవాడ పోలీసు కమిషనర్‌ను గవర్నర్ ఆదేశించారు. అక్రమదందాకు తెరలేపిన సుమతి సంస్థ మేనేజర్ మునిశంకర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com